ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 132 బుధవారం 29 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 132 Wednesday 29 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## నేనే రాజునైతే సీన్ వేరేలా ఉంటుంది

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- దేశానికి డెమోక్రట్లు అత్యంత ప్రమాదకరమని.. తనపై జరిగిన హత్యాయత్నానికి ఒకరకంగా వాళ్లే కారణమని ఆరోపించారు.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశానికి డెమోక్రట్లు అత్యంత ప్రమాదకరమని.. తనపై జరిగిన హత్యాయత్నానికి ఒకరకంగా వాళ్లే కారణమని మిగతా 2లో

## పోరు ఆపితే తెరుస్తాం

- హార్మూజ్ జలసంధిని దిగ్బంధం నుంచి విముక్తి కల్పించి యుద్ధానికి చరమగీతం పాడితే హార్మూజ్ జలసంధి గుండా విదేశీ వాణిజ్యనౌకల రాకపోకలకు మార్గం సుగమం చేస్తామని ఇరాన్ కొత్త ప్రతిపాదనలను తెరమీదకు తెచ్చింది.



హార్మూజ్ జలసంధిని దిగ్బంధం నుంచి విముక్తి కల్పించి యుద్ధానికి చరమగీతం పాడితే హార్మూజ్ జలసంధి గుండా విదేశీ వాణిజ్యనౌకల రాకపోకలకు మార్గం సుగమం మిగతా 2లో


## న్యాయవ్యవస్థపై గౌరవం.. కానీ సత్యాగ్రహం తప్పదు: కేజ్రీవాల్

- ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ , మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మంగళవారం రాజ్‌ఘాట్‌ను సందర్శించారు.
- మహాత్మా గాంధీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ , మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మంగళవారం రాజ్‌ఘాట్‌ను సందర్శించారు. మహాత్మా గాంధీ స్మారకం వద్ద మిగతా 2లో

## 'ఇది కూటమి ప్రభుత్వం సృష్టించిన సంక్షోభం'



- పక్క రాష్ట్రాల్లోనూ, దేశంలోనూ ఎక్కడ లేని పెట్రోల్, డీజిల్ కొరత ఏపీలోనే ఎందుకు వచ్చిందని నిలదీశారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి.
- కావాలనే ఏపీలో పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించిందని, అందుకు కూటమి ప్రభుత్వమే కారణమని ధ్వజమెత్తారు.
- ఏపీలోని పెట్రోల్, డీజిల్ సంక్షోభంపై తాడేపల్లి నుంచి మాట్లాడిన సజ్జల.. 'పెట్రోల్,డీజిల్ కొరతలో ఏపీలో ప్రజా జీవనం స్తంభించింది.

పక్క రాష్ట్రాల్లోనూ, దేశంలోనూ ఎక్కడ లేని పెట్రోల్, డీజిల్ కొరత ఏపీలోనే ఎందుకు వచ్చిందని నిలదీశారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. మిగతా 2లో

### గూగుల్ రాక ఏపీకి గేమ్ ఛేంజర్ :
# డేటా గేట్‌వేగా విశాఖ

**ఏపీకి వచ్చే ప్రతి పరిశ్రమకూ అండగా ఉంటాం**

**భారత గ్రోత్ ఇంజిన్‌గా గూగుల్**

**అంతర్జాతీయ డేటా గేట్‌వేగా విశాఖ**

**బంకుల వద్ద రద్దీ తగ్గాలి.. అవసరమైతే ఆ సిస్టమ్ పెట్టండి**

- ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇదొక మరచిపోలేని రోజని, గూగుల్ సంస్థ రాకతో రాష్ట్ర భవిష్యత్తు పూర్తిగా మారిపోబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు.
- తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు.
- ఒకప్పుడు కేవలం సెర్చ్ ఇంజిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన గూగుల్, నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది అని చంద్రబాబు కొనియాడారు.
- గూగుల్‌తో పాటు పోర్టుల రంగంలో దిగ్గజ సంస్థ అదానీ, కమ్యూనికేషన్ రంగంలో అగ్రగామి ఎయిర్‌టెల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు.
- నిరంతరం కొత్త ఆలోచనలు చేసే ఈ మూడు సంస్థల రాక ఏపీకి ఒక 'గేమ్ ఛేంజర్' అని ఆయన అభివర్ణించారు.




ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇదొక మరచిపోలేని రోజని, గూగుల్ సంస్థ రాకతో రాష్ట్ర భవిష్యత్తు పూర్తిగా మారిపోబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఒకప్పుడు కేవలం సెర్చ్ ఇంజిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన మిగతా 2లో

## ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవాలి



- ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు తగిన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిక
- పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని వ్యాఖ్య
- ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామన్న రాజ్‌నాథ్ సింగ్

ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) వెనుకాడకూడదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలను ఎదుర్కోక మిగతా 2లో

### ఇంధన అక్రమాలపై ఉక్కుపాదం..
# పక్కదోవ పట్టిస్తే కఠిన చర్యలే

**కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు**

- రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత, బంకుల నిర్వహణపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.
- ఇంధనాన్ని పక్కదోవ పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



ఇంధన సమస్యపై మంత్రి నాదెండ్ల మనోహర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంధనాన్ని పక్కదోవ పట్టించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు ఉన్నా సరే.. మిగతా 2లో

## దేశం గర్వించదగ్గ విజనరీ లీడర్.



**చంద్రబాబు విజన్ కు హ్యాట్సాఫ్**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే గ్లోబల్ 'ఐటీ పట్నం'గా అవతరించబోతోందని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రశంసించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే గ్లోబల్ 'ఐటీ పట్నం'గా మిగతా 2లో

### కూటమి నేతలు, డీలర్లు కుమ్మక్కై
# దోపిడీకి పాల్పడుతున్నారు

**ఇంధన కొరత కృత్రిమం.. దోపిడీ కోసమే**

- ఏపీలో పెట్రోల్, డీజిల్ కొరత కృత్రిమమేనన్న జగన్
- ఈ సంక్షోభంతో రైతులు, ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరిక



రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది సహజంగా ఏర్పడిన సంక్షోభం కాదని, కూటమి నాయకులు, పెట్రోల్ బంకుల డీలర్లు కుమ్మక్కై సృష్టించిన కృత్రిమ కొరత అని సంచలన ఆరోపణలు చేశారు. సమస్య వచ్చినప్పుడు దాన్ని మిగతా 2లో

## 'దేశంలో ఎక్కడా లేని కొరత ఏపీలోనే ఎందుకు?'



- కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శిని కలిసిన అవినాశ్ రెడ్డి
- రాష్ట్రంలో 70 శాతం పెట్రోల్ బంకులు నో స్టాక్ బోర్డులు పెట్టాయని వెల్లడి
- రైతులు, ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన

ఏపీలో కొనసాగుతున్న ఇంధన సంక్షోభంపై వైసీపీ తన పోరాటాన్ని ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లింది. పార్టీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ఈరోజు కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ మిట్టల్‌ను కలిసి రాష్ట్రంలోని పరిస్థితులపై ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో సుమారు 70 శాతం పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టాయని, మిగతా 2లో

- ఉక్కు నగరం ఇకపై 'డేటా సిటీ'గా మారుతుందన్న మంత్రి లోకేశ్
- విశాఖను ట్రిలియన్ డాలర్ ఎకనామిక్ రీజియన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి
- కొందరు కేసులు వేసి ప్రాజెక్టును అడ్డుకోవాలని చూశారని పరోక్ష విమర్శలు
- విశాఖపట్నం తర్లువాడలో 'గూగుల్ ఏఐ డేటా హబ్' నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు.
- ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో పాటు గూగుల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు
- రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ ఐటీ ముఖచిత్రాన్ని మార్చేసే దిశగా గూగుల్ ఏఐ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో కీలక ప్రసంగం చేశారు

### ఉక్కు నగరం నుంచి డేటా సిటీగా విశాఖ..
# చరిత్ర సృష్టిస్తున్నాం

**విశాఖ స్టీల్ సిటీ నుంచి గ్లోబల్ ఏఐ హబ్‌గా మారింది: మంత్రి లోకేష్**

**పెట్టుబడులతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోంది: మంత్రి లోకేశ్**

**విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్‌కు శంకుస్థాపన**

**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వ విధానమని స్పష్టీకరణ**



విశాఖపట్నం తర్లువాడలో 'గూగుల్ ఏఐ డేటా హబ్' నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో పాటు మిగతా 2లో

### ఎక్కడా లేని ఇంధన కొరత
## ఏపీలోనే ఎందుకొచ్చింది?




- ఇంధన సంక్షోభంపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన వైఎస్ షర్మిల
- రూ.500 డీజిల్ కోసం ఆక్వా రైతు పడిన ఆవేదనను ప్రస్తావించిన వైనం
- ఇది రైతును రక్షించే ప్రభుత్వమా, భక్షించే ప్రభుత్వమా అని ప్రశ్న

రాష్ట్రంలో తీవ్ర ఇంధన సంక్షోభం ఏర్పడిందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రూ.500 డీజిల్ కోసం మిగతా 2లో

# నేనే రాజునైతే సీన్ వేరేలా ఉంటుంది

ఆరోపించారు.ఈ క్రమంలో మీడియాపైనా ఆయన చిందులు తొక్కారు.''నేరాల విషయంలో మీడియా, డెమోక్రట్లు ఒకేలా ఉన్నాయి. నేను మాత్రం చాలా స్ట్రాంగ్‌గా ఉన్నా. నో కింగ్స్ ఆందోళనలో పాల్గొన్న వ్యక్తే నాపై హత్యాయత్నం చేశాడు. నేరస్తుడు వైడ్ అవేక్స్ అనే టీంలో సభ్యుడిగా ఉన్నాడు. నో కింగ్స్ నిరసనలకు కొందరు కుట్రదారులు ఫండింగ్ చేశారు. రాజుల్లేరు.. నేను రాజును కాదు. నేనే గనుక రాజును అయితే సీన్ వేరేలా ఉండేది” అని అన్నారాయన. సీబీఎస్ ‘60 నిమిషాలు’ కార్యక్రమంలో జరిగిన ఇంటర్వ్యూలో ట్రంప్ పై వ్యాఖ్యలు చేశారు.తనపై జరిగిన హత్యాయత్నం గురించి స్పందిస్తూ.. అమెరికా అధ్యక్షులపై హత్యాయత్నం కొత్తేం కాదు. అది ఎప్పుడూ జరిగేదే. గతంలో గతంలో అబ్రహం లింకన్, మెక్ కిన్లే, కెనెడీలపైనా జరిగాయి. డెమోక్రట్ల విషపూరిత ప్రసంగాల వల్లే ఇలా జరుగుతోంది. వాళ్లు అమెరికాకు అత్యంత ప్రమాదకరం” అని అన్నారాయన.అదే సమయంలో కాల్పులకు దిగిన నిందితుడు కోలో టోమస్ ఎలెన్ చేసిన సంచలన ఆరోపణలను సీబీఎస్ ప్రతినిధి నోరా ఓడోనెల్ ప్రస్తావించారు. అయితే.. “నేను రేపిస్ట్‌ను కాదు” అంటూ ట్రంప్ ఆమెపై ఆయన ఫైర్ అయ్యారు.

# పోరు ఆపితే తెరుస్తాం

చేస్తామని ఇరాన్ కొత్త ప్రతిపాదనలను తెరమీదకు తెచ్చింది. ఒమన్ నుంచి పాకిస్తాన్‌కు చేరుకున్న ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఈ మేరకు తమ ప్రతిపాదనలకు హెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి తెలియజేశారు. వీటిని అమెరికాకు పాక్ అందజేయనుంది. వీటిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విముఖత చూపొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇరాన్ మంత్రి అరాఘ్చి సోమవారం రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. తమ సార్వభౌమత్వం కోసం పోరాడుతున్న ఇరానియన్లను ఈ సందర్భంగా పుతిన్ పొగిడారు. తర్వాత పశ్చిమాసియా యుద్ధం, హార్మూజ్ దిగ్బంధం, అమెరికా షరతులు, ఇరాన్ డిమాండ్లు తదితర కీలకాంశాలపై అరాఘ్చి, పుతిన్ విస్తృతంగా చర్చించుకున్నారని రష్యా అధ్యక్షభవనం క్రిమ్లిన్ తెలిపింది.

## న్యాయవ్యవస్థపై గౌరవం.. కానీ సత్యాగ్రహం తప్పదు: కేజ్రీవాల్

పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బెయిల్‌పై విడుదలైన తర్వాత కేజ్రీవాల్.. గాంధీ స్మారకాన్ని సందర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో కేజ్రీవాల్, సిసోడియాలతో పాటు ఢిల్లీ మాజీ సీఎం అతిశీ మర్లెనా, ఆప్ ఎమ్మెల్యేలు, పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తూ అవినీతిపై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు.రాజ్‌ఘాట్ సందర్శన అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ పోరాటం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ మద్యం స్కాం కేసు కోర్టుకు సంబంధించిన విషయమని.. తాము భారత న్యాయ వ్యవస్థను, కోర్టులను పూర్తిస్థాయిలో గౌరవిస్తామని స్పష్టం చేశారు. తమపై వచ్చిన ఆరోపణలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

## ‘ఇది కూటమి ప్రభుత్వం సృష్టించిన సంక్షోభం’

కావాలనే ఏపీలో పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించిందని, అందుకు కూటమి ప్రభుత్వమే కారణమని ధ్వజమెత్తారు. ఏపీలోని పెట్రోల్, డీజిల్ సంక్షోభంపై తాడేపల్లి నుంచి మాట్లాడిన సజ్జల.. ‘పెట్రోల్,డీజిల్ కొరతలో ఏపీలో ప్రజా జీవనం స్తంభించింది. ఏపీలో పెట్రోల్ కొరత తీవ్రంగా ఉంది. నాలుగైదు రోజులుగా పెట్రోల్ కొరత ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదు. పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా అక్కడ కొరత లేదు.ఏపీలో పెట్రోల్,డీజిల్ కొరతకు కూటమి ప్రభుత్వమే కారణం. ఇది కూటమి ప్రభుత్వం సృష్టించిన సంక్షోభం. ఇక్కడ పానిక్ భయంతో.. 0 సంక్షోభం అంతా మీరు క్రియేట్ చేసిందే. కావాలనే ఏపీలో పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించారు. సమస్య పరిష్కరించకుండా ఏదో మాట్లాడుతున్నారు. 24న సివిల్ సప్లై కమిషనర్ ఆయిల్ కంపెనీలకు లేఖ రాశారు. అమరావతి పనులకు పెట్రోల్, డీజిల్ కేటాయించాలని కోరారు. ఇది చట్టానికి విరుద్ధమని ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని కేంద్రం సూచించింది. మరో 20 ఏళ్ల రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లడంలో బాబు సిద్ధహస్తుడు. డీజిల్ తీసుకురాని వాళ్లు.. పరిశ్రమలు ఏం తీసుకొస్తారు?’ అని ప్రశ్నించారు.

## ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవాలి

తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత సంవత్సరం జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని అన్నారు. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి, ఉగ్రవాదులు ఎక్కడున్నా తప్పించుకోలేరని నిరూపించిందని అన్నారు. ఉగ్రవాదం ప్రపంచానికి ప్రధాన సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని అన్నారు.ప్రభుత్వ మద్దతుతో జరిగి సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదని ఈ సందర్భంగా కోరారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ ముందుండాలని కోరారు. గత కొన్నేళ్లుగా జరుగుతున్న వరుస ఘర్షణల కారణంగా ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఇటీవలి యుద్ధాలను ఉద్దేశించి అన్నారు..

## ‘దేశంలో ఎక్కడా లేని కొరత ఏపీలోనే ఎందుకు?’

బైక్‌లకు కూడా రూ. 200 కంటే ఎక్కువ పెట్రోల్ పోయని దుస్థితి నెలకొందని ఆయన కేంద్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం మీడియాతో మాట్లాడిన అవినాశ్ రెడ్డి, ప్రజల కష్టాలను తీర్చాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే బ్లాక్ మార్కెట్ చేసే వారితో కుమ్మక్కయిందని సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా రబీ కోతల సమయంలో డీజిల్ దొరకక రైతులు, ఏరియేటర్లు నడవక ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమర్షియల్ ఎల్పీజీ ధరలు పెరిగినా బ్లాక్ మార్కెటింగ్ ఆగడం లేదని, ఆయిల్ కంపెనీలు సరఫరాను తగ్గించడం వెనుక ఉన్న ఉద్దేశపూర్వక చర్యలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఏపీకి అవసరమైన ఇంధన నిల్వలను పంపి, పరిస్థితిని చక్కదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఏపీలో పెట్రోల్,డీజిల్ సంక్షోభానికి సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ మిట్టల్‌ను వైఎస్సార్‌సీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి కలిశారు. ఏపీలో పెట్రోల్, డీజిల్ సంక్షోభాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో పెట్రో కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని నీరజ్ మిట్టల్ దృష్టికి తీసుకెళ్లారు అవినాష్‌రెడ్డి. ఏపీలోని పరిస్థితులను చక్కదిద్ది అవసరమైన పెట్రోల్, డీజిల్, ఎల్పీజీని అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు

## ఎక్కడా లేని ఇంధన కొరత ఏపీలోనే ఎందుకొచ్చింది?

ఓ ఆక్వా రైతు పడిన ఆవేదనను ప్రస్తావిస్తూ, ఇది రైతులను రక్షించే ప్రభుత్వమా లేక భక్షించే ప్రభుత్వమా అని ఘాటుగా ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో ఆక్వా రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, ఇది వారి పాలిట శాపంగా పరిణమించిందని ఆమె విమర్శించారు. ఈ మేరకు ఆమె ఓ రైతు ఆక్రోశిస్తున్న ఓ వీడియో పంచుకున్నారు. “కూటమి పాపం.. ఆక్వా రైతన్న పాలిట శాపం. రాష్ట్రంలో ఇంధన సంక్షోభం రొయ్య రైతులకు అంతులేని కష్టం. కంటికి రెప్పలా చూసుకొనే రొయ్య పిల్లలను బ్రతికించేందుకు ఓ పెట్రోల్ బంకు దగ్గర రైతన్న పడిన ఆవేదన వర్ణనాతీతం. రూ. 500 డీజిల్ కోసం ఆ రైతు రోదించిన తీరు చూసి కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలి. “అన్నా నాకు ఫ్యాన్ సీట్లు (ఏరేటర్) తిరగాలన్నా .. అప్పుచేసి రొయ్య పిల్ల వేశాను.. ఫ్యాన్ సీట్లు తిరగకపోతే నా రొయ్య పిల్ల చచ్చిపోద్ది అన్న” రైతన్న ఆవేదన వింటుంటే ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా? లేనట్లా? చంద్రబాబు గారి ఛాతిలో ఉన్నది గుండెనా? బండనా? ఇది రైతన్నను రక్షించే ప్రభుత్వమా? భక్షించే ప్రభుత్వమా? ఇదేనా చంద్రబాబు గారి విజినరీ? దీన్నే అంటారా అద్భుతమైన గుడ్ గవర్నెన్స్?రైతులతో కాళ్లు పట్టించుకున్న పాపం ఈ కూటమి ప్రభుత్వానికి తగలకపోదు. ఎక్కడా లేని ఇంధన సంక్షోభం ఏపీలోనే ఎందుకొచ్చింది ? ఎన్డీయే పాలిత రాష్ట్రంలో ఇంధనం కోసం ప్రజల పడిగాపులా? పెట్రోల్ బంకుల దగ్గర మల్లయుద్ధాలా? రేషన్ విధానంలో పెట్రోల్, డీజిల్ పోయడమా? సరిపడేంత ఇంధనం ఉంటే దాదాపు 3 వేల బంకుల్లో నో స్టాక్ బోర్డులు ఇవ్వాల్టికి ఎందుకున్నాయి? ఇదేనా రాష్ట్ర ప్రజలపై కేంద్రానికున్న చిత్తశుద్ధి? ఇందుకేనా పడి పడి మోదీజీకి మద్దతు ఇచ్చేది? బంకుల దగ్గర జనాలు అవస్థలు పడుతుంటే, ప్రత్యక్షంగా అన్నీ రంగాలపై ఇంధన సంక్షోభం తీవ్ర పరిణామాలు చూపిస్తుంటే, ఇంకా బీజేపీ భజన చేయడానికి, మోదీగారి తొత్తుగా ఉండటానికి చంద్రబాబు గారు సిగ్గుపడాలి. రాష్ట్రంపై బీజేపీకి పట్టింపు లేదనడానికి ఇంధన సంక్షోభం ఒక నిదర్శనం. వదంతులు నమ్మొద్దని చెప్పే బదులు... ఇప్పటికైనా కళ్లు తెరవండి చంద్రబాబు గారు” అంటూ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ‘కూటమి ప్రభుత్వం కాదు.. క్యూలో నిలబెట్టే ప్రభుత్వం’

రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని..క్యూలో నిలబెట్టే ప్రభుత్వం అని మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఎద్దేవా చేశారు. ఏపీలో ఇంధన సంక్షోభంపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం చేతులెత్తేసింది. చంద్రబాబు సినియరిటీ..విజనరీ ఎవరికి కావాలి?. పెట్రోల్ బంకుల వద్ద పరిస్థితి దయనీయంగా మారింది.కూటమి సర్కార్‌కు పబ్లిసిటీ తప్ప.. ఏమీ చేతకాదు. స్టాక్ లేక బంకులు మూసివేశారు.ఇది కూటమి ప్రభుత్వం కాదు.. క్యూలో నిలబెట్టే ప్రభుత్వం. గ్యాస్,పెట్రోల్,డీజిల్, యూరియా కోసం ప్రజల్ని, రైతులను క్యూలు కట్టిస్తున్నారు. వరి కోతలు..ఆక్వా కల్చర్‌కు డీజిల్ లేని దుస్థితి.కూటమీ ప్రభుత్వం ఫెల్యూర్ గవర్నమెంట్.. పబ్లిసిటీ తప్పా ప్రజా సమస్యలు పట్టడం లేదు. ఐదు రోజుల నుండి సీఎం ఆగ్రహం అంటున్నారు. సీఎం ఆగ్రహనికి విలువలేదా? కరోనా కష్టకాలంలో రాష్ట్ర ప్రజల్ని వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎలా ఆదుకున్నారో గుర్తు తెచ్చుకోవాలని హితువు పలికారు.

# గూగుల్ రాక ఏపీకి గేమ్ ఛేంజర్ : డేటా గేట్‌వేగా విశాఖ

గూగుల్, నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది అని చంద్రబాబు కొనియాడారు. గూగుల్‌తో పాటు పోర్టుల రంగంలో దిగ్గజ సంస్థ అదానీ, కమ్యూనికేషన్ రంగంలో అగ్రగామి ఎయిర్‌టెల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. నిరంతరం కొత్త ఆలోచనలు చేసే ఈ మూడు సంస్థల రాక ఏపీకి ఒక 'గేమ్ ఛేంజర్' అని ఆయన అభివర్ణించారు.తర్లువాడలో ఏర్పాటు కానున్న 1 గిగావాట్ సామర్థ్యం గల ఏఐ డేటా సెంటర్ ద్వారా విశాఖ నగరం ప్రపంచ పటంలో నిలవబోతోందని సీఎం అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం అంతర్జాతీయ డేటా గేట్‌వేగా మారుతుందని, అనకాపల్లి జిల్లా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా తరహాలో పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. “గూగుల్ ఆవిష్కరణలు - ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. ఈ రెండింటి కలయిక రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుంది” అని వ్యాఖ్యానించారు.2028 సెప్టెంబర్ నాటికి ఈ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలని, అవసరమైతే రెండు నెలల ముందే పూర్తి చేసేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. జూలైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తామని, జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం కానుందని వెల్లడించారు. తమ ప్రభుత్వం కేవలం వీశీకలకే పరిమితం కాదని, ఒప్పందాలను కార్యరూపంలోకి తెచ్చి ప్రారంభించడంలో కూడా ముందుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇంధన సరఫరా సాధారణ స్థితికి వచ్చే వరకు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బంకుల వద్ద వాహనదారులు గంటల తరబడి వేచి చూడకుండా చర్యలు తీసుకోవాలని, రద్దీ ఎక్కువగా ఉన్న చోట పరిస్థితిని చక్కదిద్దేందుకు అవసరమైతే టోకెన్ లేదా స్లాట్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు.ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు జిల్లాల కలెక్టర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. పెట్రోలియం కంపెనీల నుంచి బంకులకు లోడ్ డిస్పాచ్ ఎలా జరుగుతోందని సీఎం అడిగి తెలుసుకోగా.. రాత్రంతా ఇంధన పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా సాగిందని అధికారులు వివరించారు. నిరంతరం బంకులకు పెట్రోల్, డీజిల్ చేరేలా ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నామని వారు ముఖ్యమంత్రికి తెలియజేశారు. అధికారులు వెల్లడించిన గణాంకాల ప్రకారం.. మంగళవారం ఉదయం 6 గంటల సమయానికి 1,402 లోడ్ల ఇంధనాన్ని డిస్పాచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. గత అర్ధరాత్రి నుంచి ఈ ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా 2,173 కిలోలీటర్ల పెట్రోల్, 2,846 కిలోలీటర్ల డీజిల్ అమ్మకాలు జరిగాయి. నిన్నటితో పోలిస్తే స్టాక్ లేని బంకుల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రస్తుతం రాష్ట్రంలోని కేవలం 432 బంకుల్లో మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో ఇంధనం అందుబాటులో ఉందని అధికారులు స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఇంధన సంక్షోభం తీవ్రరూపం దాల్చుతోంది. వరుసగా మూడో రోజు కూడా పెట్రోల్, డీజిల్ కొరత వాహనదారులను అతలాకుతలం చేస్తోంది. ప్రభుత్వం మరియు పౌరసరఫరాల శాఖ తగినన్ని నిల్వలు ఉన్నాయని ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. నగరాల నుంచి గ్రామాల వరకు మెజారిటీ పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇంధనం అందుబాటులో ఉన్న కొద్దిపాటి బంకుల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. డీజిల్ కొరత కారణంగా రవాణా రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. గంటల తరబడి వేచి చూసినా పెట్రోల్ దొరక్కపోవడంతో వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగంలో సరికొత్త శకానికి నాంది పడింది. విశాఖను గ్లోబల్ ఐటీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో తర్లువాడలో 'గూగుల్ ఏఐ డేటా హబ్' నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు గూగుల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.గూగుల్ సంస్థ రాష్ట్రంలో మొత్తం రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో మూడు ప్రాంతాల్లో డేటా సెంటర్లను నిర్మించనుంది. 1 గిగావాట్ సామర్థ్యంతో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టులు 2028 నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. తొలి దశలో తర్లువాడలో పనులు ప్రారంభం కాగా.. దీని కోసం ప్రభుత్వం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో సుమారు 600 ఎకరాలకు పైగా భూమిని కేటాయించింది. తర్లువాడలో 266.6 ఎకరాలు, అడవివరంలో 160 ఎకరాలు , రాంబిల్లి వద్ద 174.80 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.ఈ భారీ ప్రాజెక్టు ద్వారా దాదాపు 1.88 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. కేవలం నిర్మాణ దశలోనే 60 వేల మందికి పని దొరుకుతుందని అంచనా. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ వర్క్ ఫోర్స్ అవసరం ఉంటుందని సమాచారం. ఆసియా ఖండంలోనే గూగుల్ క్లౌడ్ సేవలకు విశాఖపట్నం ప్రధాన ముఖద్వారంగా మారబోతోంది. సబ్‌సీ కేబుల్ నెట్‌వర్క్‌కు ఇది కేంద్రం కానుండటంతో ఏఐ హబ్ గేట్ వే గా అంతర్జాతీయ స్థాయిలో వైజాగ్ పేరు మారుమోగనుంది.ఐటీ అభివృద్ధిలో హైదరాబాద్ కంటే మెరుగ్గా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. పదేళ్లలో విశాఖ ఐటీ హబ్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖలో పూర్తి ఎకో సిస్టమ్ తయారు చేస్తున్నామని తెలిపారు. విశాఖ వేదికగా ఏర్పాటు చేసిన 'భారత్ ఏఐ శక్తి కాన్‌క్లేవ్'లో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. డేటా సెంటర్లు తేవడమే కాదు.. వాటి నిర్వహణ కూడా కీలకమని అన్నారు. పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఏపీకి వచ్చిన ప్రతి పరిశ్రమకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు, సంస్థల పురోగతిపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు. కాగా, ఈరోజు విశాఖ జిల్లా ఆనందపురం మండలం తర్లువాడలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు భూమిపూజ జరిగింది.సీఎం చంద్రబాబు నాయుడు, గూగుల్ సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్.. ఏపీలో ఏర్పాటు కావడంపై కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురుస్తున్నాయి. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తి కానుంది. మరోవైపు అతి త్వరలో అన్ని రంగాల్లో ఏఐ సేవలు విస్తరించనున్నాయి.

# ఉక్కు నగరం నుంచి డేటా సిటీగా విశాఖ.. చరిత్ర సృష్టిస్తున్నాం

గూగుల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ ఐటీ ముఖచిత్రాన్ని మార్చేసే దిశగా గూగుల్ ఏఐ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో కీలక ప్రసంగం చేశారు.“ నిన్నటి వరకు ‘ఉక్కు నగరం’గా ఉన్న విశాఖ, నేటి నుంచి ప్రపంచ స్థాయి ‘ఏఐ హబ్’గా అవతరించబోతోందని ఆయన ప్రకటించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రభుత్వ విజనరీ లీడర్‌షిప్ గురించి వివరించి గూగుల్ వంటి దిగ్గజ సంస్థలను ఒప్పించగలిగామని తెలిపారు. ఈ సందర్భంగా ‘నమో’ అంటే నాయుడు- మోడీ అని, వీరిద్దరి సమన్వయంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర అభివృద్ధిపై తమ విధానాన్ని స్పష్టం చేస్తూ, “ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని” (అమరావతి) అనేది తమ నినాదమని, అయితే అభివృద్ధిని మాత్రం అన్ని ప్రాంతాలకు వికేంద్రీకరిస్తున్నామని లోకేష్ పేర్కొన్నారు. ఐటీ, ఏఐ రంగాలకు విశాఖను కేంద్రంగా మార్చడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతం ఆర్థికంగా బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే లక్ష్యమని, గూగుల్ ఏఐ హబ్ వంటి ప్రాజెక్టులు అందులో కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ చారిత్రక ప్రాజెక్టుతో ఉక్కు నగరంగా పేరుగాంచిన విశాఖ.. ఇకపై ‘డేటా సిటీ’గా ప్రపంచ పటంలో నిలవనుందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా భారత్‌లోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వచ్చిందని, ఇది రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.శంకుస్థాపన కార్యక్రమం అనంతరం మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు సహకరిస్తున్న అదానీ కనెక్స్, ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా సంస్థలకు, భూములు ఇచ్చిన రైతులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏఐ డేటా సెంటర్‌తో విశాఖ గ్లోబల్ ఐటీ మ్యాప్‌లో చేరిందని, ఈ ప్రాంతాన్ని మొదటి ట్రిలియన్ డాలర్ ఎకనామిక్ రీజియన్‌గా అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు.2019-24 మధ్య రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని పునరుద్ధరించేందుకే ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని లోకేశ్ అన్నారు. సీఎం చంద్రబాబుకు సైబరాబాద్‌ను హైటెక్ సిటీగా మార్చిన ట్రాక్ రికార్డు ఉందని గుర్తుచేశారు. ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి ప్రాజెక్టులు వేగంగా వస్తుండటమే రాష్ట్రంపై పెట్టుబడిదారులకు పెరిగిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ సహకారంతో దేశంలోనే 25 శాతం మేర పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయని వివరించారు.తమది ‘ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని’ విధానమని, ‘అభివృద్ధి వికేంద్రీకరణ’ నినాదంతో ముందుకు వెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. క్లస్టర్ ఆధారిత అభివృద్ధితో ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టుతో పాటు మొత్తం 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.కొందరు ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కేసులు వేసి ఇబ్బంది పెట్టాలని చూశారని లోకేశ్ విమర్శించారు. ‘ప్రజా ప్రభుత్వానిది గూగుల్ అయితే, ఆ పార్టీది గొడ్డలి’ అంటూ పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసం ఉంచి పెట్టుబడులు పెట్టినందుకు గూగుల్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో ప్రయోజనాలు చూపిస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) తర్లువాడలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ సంస్థ ప్రతినిధులు, కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ డేటా సెంటర్‌కు తర్లువాడ, రాంబిల్లి, అడవివరంలో 600 ఎకరాలను ఏపీ సర్కార్ కేటాయించింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రి లోకేశ్ మాట్లాడారు.

మాది గూగుల్.. వైసీపీది గొడ్డలి..

వైజాగ్‌లో అంటే గూగుల్ అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఒకలెక్క.. ఇక నుంచి మరో లెక్క అని చెప్పుకొచ్చారు. ఇవాళ్టి నుంచి విశాఖ ముఖచిత్రం మారబోతోందని తెలిపారు. సరికొత్త చరిత్రకు ఇవాళ పునాదిగా మారిందని వెల్లడించారు. ఇకపై డేటా ఏఐ హబ్‌గా విశాఖపట్నం మారుతోందని వివరించారు.

# ఇంధన అక్రమాలపై ఉక్కుపాదం.. పక్కదోవ పట్టిస్తే కఠిన చర్యలే

లేదని వాహనదారులకు చెబుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినియోగదారుల సేవా కేంద్రం టోల్ ఫ్రీ నంబర్ 1967కు వచ్చిన ఫిర్యాదుల్లో అధిక భాగం పెట్రోల్ బంకులు ఇంధనం ఇవ్వడం లేదని వస్తున్నాయన్నారు. ఈ ఫిర్యాదులపై జిల్లావారీగా రిపోర్టులు సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో పెట్రోల్ బంకుల మూసివేతలు క్రమంగా తగ్గుతున్నాయని మంత్రి తెలిపారు. ఆయిల్ కంపెనీల నుంచి డిస్పాచ్‌లు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వస్తున్న లోడ్లు వాహనదారులకు పూర్తిస్థాయిలో అందేలా చొరవ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఆక్వా రైతులు ప్రస్తుతం కీలక సమయంలో ఉన్నారని.. వారికి ఏ పరిస్థితుల్లోనూ ఇంధన కొరత రాకుండా చూడాలని తెలిపారు. రబీ పంట కోతల సమయంలో కూడా రైతులకు ఆయిల్ సకాలంలో అందేలా వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇబ్బంది ఏర్పడితే ఉన్నతాధికారులు వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేయాలని, సోషల్ మీడియాలో అనవసరమైన పుకార్లు వ్యాప్తి చేసేవారిపై నిఘా ఉంచాలని సూచనలు చేశారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పరిస్థితి పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చే వరకు నిరంతర సమీక్ష, సమన్వయం అవసరమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత, బంకుల నిర్వహణపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంధనాన్ని పక్కదోవ పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు.పెట్రోల్, డీజిల్‌ను బ్లాక్ మార్కెట్‌కు తరలించే బంకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. బంకుల్లో స్టాక్ ఉంచుకుని కూడా, వాహనదారులకు 'నో స్టాక్' బోర్డులు పెట్టి ఇబ్బంది పెట్టే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఇంధన లభ్యతను దృష్టిలో ఉంచుకుని బంకుల్లో ప్రస్తుతం అమలు చేస్తున్న 'రేషన్ పద్ధతి'ని ఇలాగే కొనసాగించాలని అధికారులకు సూచించారు.

1967 టోల్ ఫ్రీ నెంబర్

ఇంధనం పోయడానికి నిరాకరిస్తున్న బంకులపై టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ ఫిర్యాదులపై జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. గత కొద్ది రోజులతో పోలిస్తే రాష్ట్రంలో బంకుల మూసివేత గణనీయంగా తగ్గిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా వెల్లడించారు.

# ధరల పెంపును ఆశించి డీలర్లు బ్లాక్ చేస్తున్నారు

అనుకూలంగా మార్చుకుని దోచుకోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని, ఇప్పుడు పెట్రోల్, డీజిల్ విషయంలోనూ అదే జరుగుతోందని విమర్శించారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ఇంధన ధరలు పెరుగుతాయనే అంచనాలతో డీలర్లు ఉద్దేశపూర్వకంగా నిల్వలను బ్లాక్ చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ఈ దోపిడీ పర్వంలో వారితో కూటమి నాయకులు జతకట్టి, లబ్ధి పొందేందుకు సిద్ధమయ్యారని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలో ఎలాంటి కొరత లేనప్పుడు, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని, ఇది పూర్తిగా మానవ సృష్ట సంక్షోభమని జగన్ స్పష్టం చేశారు.ఈ కృత్రిమ కొరత కారణంగా అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రబీ పంటల కోతల సమయం కావడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని అన్నారు. పంట నూర్పిడి యంత్రాలకు రోజుకు 100 నుంచి 160 లీటర్ల డీజిల్ అవసరం కాగా, సరఫరా నిలిచిపోవడంతో యంత్రాలు పొలాల్లోనే ఆగిపోతున్నాయని తెలిపారు. దీనివల్ల రైతులు కోలుకోలేని నష్టాలను చవిచూస్తున్నారని వివరించారు. అలాగే, ఆక్వా రంగంలో ఏరియేటర్లు నడిపేందుకు డీజిల్ అందక రొయ్యలు, చేపల రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఈ తీవ్రమైన సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం ఒక సమగ్ర సమీక్ష కూడా నిర్వహించకుండా, కేవలం మీడియాకు లీకులిస్తూ కాలయాపన చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు. సరఫరా తగ్గుతుందనే భయంతో ప్రజలే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని కుంటిసాకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో విత్తనాలు, ఎరువులు, యూరియా నుంచి వంట గ్యాస్ వరకు ఇలాగే కృత్రిమ కొరత సృష్టించి చంద్రబాబు లబ్ధి పొందారని, ఇప్పుడు ఆ జాబితాలో పెట్రోల్, డీజిల్‌ను చేర్చారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పరిస్థితిని చక్కదిద్దాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, తగిన గుణపాఠం చెబుతారని జగన్ హెచ్చరించారుచేసుకోవడం దుర్మార్గం. దళారుల ప్రమేయం లేకుండా వెంటనే వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. రైతుబంధు పథకాన్ని నిర్వీర్యం చేసి ఒక్కో దఫాలో ఒక్కో ఎకరాకు డబ్బులు ఇస్తూ రైతులను ప్రభుత్వం వంచిస్తోంది..’ అని కేసీఆర్ ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అభయహస్తం మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చేలా క్షేత్రస్థాయిలో ఒత్తిడి తెచ్చేందుకు పోరాటం కోసం నడుం బిగించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై పోరాటం ఉధృతం చేయాలన్నారు. భారత్ రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో సోమవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ విజనరీ లీడర్.

అవతరించబోతోందని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రశంసించారు.విశాఖలో గూగుల్ ఏఐ డేటా హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రధాని మోదీ, చంద్రబాబు నాయుడుల అభివృద్ధి కాంక్షను కొనియాడారు.

చంద్రబాబు విజన్‌కు హ్యాట్సాఫ్

ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. “ప్రధాని మోదీ విజన్‌కు అనుగుణంగా చంద్రబాబు గారు పనిచేస్తున్న తీరు అద్భుతం. ఆయన దేశం గర్వించదగ్గ విజనరీ లీడర్. గతంలో ఆయన సైబరాబాద్‌ను నిర్మించారు; అప్పట్లో ఆయన నిర్మించిన సైబర్ టవర్స్ నేడు ఐటీ అభివృద్ధిలో ఎంతటి కీలక పాత్ర పోషిస్తున్నాయో అందరికీ తెలుసు. ఇప్పుడు అదే తరహాలో ఈ ఏఐ డేటా హబ్ ద్వారా విశాఖను ప్రపంచస్థాయి ఏఐ నిపుణులకు కేంద్రంగా మార్చబోతున్నారు. ఆయన విజన్‌కు నా హ్యాట్సాఫ్” అని వ్యాఖ్యానించారు.

యువ నాయకత్వంపై ప్రశంసలు

రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్‌పై కూడా అశ్వినీ వైష్ణవ్ ప్రశంసల జల్లు కురిపించారు. “యువనేత లోకేశ్ ఎనర్జీ , నాయకత్వం అద్భుతం. సమస్యలకు పరిష్కారం చూపడంలో ఆయన యువ నాయకులందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ముఖ్యంగా ఏఐ డేటా హబ్ ప్రాజెక్టు నిర్మాణంపై ఆయనకు ఉన్న స్పష్టత చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది” అని పేర్కొన్నారు. అలాగే కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లు పార్లమెంట్‌లో చక్కటి వక్తలని, వారు రాష్ట్ర సమస్యలను సమర్థవంతంగా వినిపిస్తున్నారని మెచ్చుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా దేశానికే గర్వకారణమని, ఈ ఏఐ డేటా హబ్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించుకుందామని వైష్ణవ్ ఈ సందర్భంగా తెలిపారు.మోదీ సర్కారుకు దక్షిణాదిపై ఏమాత్రం వివక్ష లేదని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. బుల్లెట్ రైళ్ల ద్వారా దక్షిణాది ముఖచిత్రం మారబోతోందన్నారు. అమరావతి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మధ్య కనెక్టివిటీ మరింత పెరగబోతోందన్నారు. బుల్లెట్ రైళ్ల రాకతో హైస్పీడ్ డైమండ్ ఏర్పాటు కాబోతోందని, దక్షిణాది పట్ల తమకున్న నిబద్ధతకు ఇదే తార్కాణమని మంత్రి తెలిపారు. విపక్షాలన్నీ తమకు దక్షిణాదిపై వివక్ష ఉందని అసత్య ప్రచారం చేస్తున్నాయని, ఆ ప్రచారాన్ని అభివృద్ధితో తిప్పికొడుతున్నామన్నారు. అన్నిరంగాల్లోనూ దక్షిణాదికి భారీ పెట్టుబడులొస్తున్నాయని, రైల్వేలు, హైవేలు, విద్యుత్, పోర్టులు.. ఇలా అన్నింటా భారీ పెట్టుబడులు ఉన్నాయని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. మోదీ సర్కార్ అన్ని రాష్ట్రాలకు అవకాశం కల్పిస్తోందన్నారు. రైల్వే నెట్వర్క్ లో ఏపీలో 100 శాతం ఎలక్ట్రిఫికేషన్ ఉంటుందన్నారు. 1759 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ పూర్తయిందని, 3300 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరుగుతోందన్నారు.ఉద్యోగం వస్తుందని, సామాన్యులకు ఎదురుచూపులే మిగులుతు న్నాయని అన్నారు. అవినీతిలో ప్రధానమంత్రి మోదీకి దీదీ ఏమాత్రం తక్కువ కాదని సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో రాహుల్ విమర్శించారు.‘టీఎంసీ అవినీతి గురించి బెంగాల్ ప్రజలందరికీ తెలుసు. ప్రధానమంత్రి మోదీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ ఎప్పుడూ దీదీ జోలికి వెళ్లలేదు. ఎందుకంటే అసలైన పోరాటం టీఎంసీతో కాదనే విషయం వాళ్లకు బాగా తెలుసు. బీజేపీతో పోరాటం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమే. బీజేపీ ఓట్ల చోరీ చేస్తుంది. ఓట్ల చోరీతోనే మహారాష్ట్ర, హర్యానాలో వాళ్లు గెలిచారు’ అని రాహుల్ ఆరోపించారు.

## రోడ్డు ప్రమాదంలో ఫార్మసీ సేల్స్‌మెన్ మృతి: కేపీహెచ్‌బీ వద్ద విషాదం




**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** నగరంలోని కేపీహెచ్‌బీ కాలనీ నిజాంపేట్ ఎక్స్ రోడ్ వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన వాటర్ ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో అభినవ్ కుమార్ మిశ్రా (25) అనే యువకుడు అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు మరియు బంధు వుల వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన అభినవ్ కుమార్ మిశ్రా గత 15 ఏళ్లుగా బోరబండలోని తన మేనమామ బిజేందర్ మణి త్రిపాఠి వద్ద ఉంటూ ఒక ఫార్మసీ కంపెనీలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే డ్యూటీ నిమిత్తం తన బైక్ (AP 28 AC 2776) పై మియాపూర్ నుండి కేపీహెచ్‌బీ వైపు వెళ్తుండగా నిజాంపేట్ చౌరస్తా వద్ద వెనుక నుండి వచ్చిన HMWS&SB వాటర్ ట్యాంకర్ డీసీఎం (AP 03 X 6727) బలంగా ఢీకొట్టింది.ప్రమాద సమయంలో అభినవ్ కింద పడిపోగా, డీసీఎం వెనుక చక్రాలు అతని తలపై నుండి వెళ్లడంతో యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ వాహనాన్ని వదిలేసి ఘటనా స్థలం నుండి పరారయ్యాడు. మృతుని మేనమామ ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి మరణానికి కారణమైన ట్యాంకర్ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం మత్తులో రాజకీయ రగడ
## : యువకుడిపై బీరు సీసాతో దాడి



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** రాజకీయ విభేదాలు, కుల ప్రస్తావన ఒక యువకుడిపై దాడికి దారితీసిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన కాటం గణేష్ యాదవ్ (26) కేపీహెచ్‌బీ 6వ ఫేజ్‌లోని ఒక హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. సోమవారం రాత్రి (ఏప్రిల్ 27) గణేష్ తన పరిచయస్తులైన గోవింద్ మలబంతి, బాజీలను కలవడానికి కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 2లోని వారి గదికి వెళ్ళాడు. అక్కడ ఐదుగురు కలిసి మద్యం సేవించారు. మంగళవారం తెల్లవారుజామున 2:30 గంటల సమయం లో వారి మధ్య రాజకీయ పార్టీల విషయంలో తీవ్ర చర్చ మొదలైంది. ఈ క్రమంలో లి"మీరు వేరే పార్టీ, మేము వేరే పార్టీ.. మాది నాయుడు కులం, మీది యాదవ కులం"లి అంటూ మాటకు మాట పెరిగింది. ఆగ్రహానికి లోనైన గోవింద్, పక్కనే ఉన్న కింగ్‌ఫిషర్ బీరు సీసాతో గణేష్ తలపై బలంగా కొట్టాడు. ఈ దాడిలో గణేష్‌కు తీవ్ర రక్తస్రావం కాగా, మరో నిందితుడు బాజీ అతనికి సహకరించాడు. బాధితుడు వెంటనే తన స్నేహితుడు మోహన్ నాయు డుకు సమాచారం అందించగా, అతను ఘటనా స్థలానికి చేరుకుని గణేష్‌ను చికిత్స నిమిత్తం రోడ్ నంబర్ 1లోని 'మై హెల్త్' ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ ఎస్ఐ కె. లింగం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో కార్మికుడే రాజు: బండి రమేష్

**కూకట్‌పల్లిలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం**



**వార్తా సంధ్య కూకట్‌పల్లి:** గత ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొన్న అభద్రత తొలగిపోయిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించి కార్మికుల జీవితాల్లో భరోసా నింపిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్ వద్ద ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. "మూడు రోజుల సమ్మెతోనే దశాబ్దాల సమస్యలకు ఈ ప్రభుత్వం పరిష్కారం చూపింది. నాడు భయంతో బతికిన కార్మికులు నేడు సగర్వంగా విధులు నిర్వహిస్తున్నారు."నాడు దొరల గడీల్లో బందీ అయిన బతుకులు, నేడు రేవంతన్న అండతో ప్రగతి చక్రాలయ్యాయి. ఉద్యోగం పోతుందన్న భయం నుంచి ప్రభుత్వ ఉద్యోగులమన్న ధీమా కల్పించిన ప్రజా ప్రభుత్వం ఇది." ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉంటూ ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళా నేతలు మరియు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి కార్యకర్తలపై కేసు నమోదు



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 28 (వార్త సంధ్య) :** భారత ప్రధాని నరేంద్ర మోడీపై ఏప్రిల్ 22 న జాతీయ పత్రికా విలేకరుల సమావేశంలో టెర్రరిస్ట్ అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టి బొమ్మను మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అంబేద్కర్ చౌక్ లో ఆయన దిష్టిబొమ్మను తగలబెట్టారు. మంగళవారం కార్యకర్తల అందరిని పోలీస్ స్టేషన్ కు పిలువగా వెళ్ళిన కార్యకర్తలపై కేసు పెట్టారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఈ దేశం కోసం ధర్మం కోసం ఎన్ని కేసులు అయినా భరించడానికి సిద్ధంగా ఉంటారు. ఈ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న నరేంద్ర మోడీ పై ఇంకెవరైనా సరే అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై మా మంథని లో మేము చేసే కార్యచరణ ఇలాగే ఉంటుందని మరోసారి హెచ్చరిస్తున్నాం అంటూ కార్యకర్తల బృందం చెప్పారు. ఇందులో పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రేపాక శంకర్,మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎల్క సదానందం,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కారంగుల రాజశేఖర్,మండల కార్యదర్శి బూడిద విష్ణు,పట్టణ కార్యదర్శి పార్వతివిష్ణు, బూత్ అధ్యక్షుడు మణుగూరు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో
## జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క డి. అనసూయ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.

**ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (వార్త సంధ్య ) :** జిల్లాలో తాగునీటి సరఫరా, సాగునీటి పరిస్థితి, సివిల్ సప్లై, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎండాకాలంలో వడదెబ్బల నివారణ చర్యలు, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న 99 సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని, గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఎండాకాలం నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సాగునీటి అవసరాలను సమయానికి తీర్చాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేసి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో నిలుస్తుందని పేర్కొన్నారు. సివిల్ సప్లై వ్యవస్థలో లోపాలు లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండాకాలంలో వడదెబ్బల నివారణకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయంతో జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తాగునీటి, సాగునీటి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం స్పందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి లో ఎండ తీవ్రతను అధిగమించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, గ్రామ పంచాయతీ, వివిధ శాఖల్లో, కార్యాలయాల్లో మంచి నీటి వసతి కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయడం జరుగుతున్నదని తెలిపారు.

## కిశోర బాలికల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**మునుగోడు,: ఏప్రిల్– 28 (వార్త సంధ్య):** మునుగోడు మండలంలో చీకటిమామిడి గ్రామశీలో ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో కిశోర బాలికల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. బాలికల శారీరక, మానసిక, సామాజిక మరియు భావోద్వేగ వికాసానికి తోడ్పడే విధంగా రూపొందించిన ఈ కార్యక్రమం గ్రామీణ స్థాయిలో విశేష స్పందన పొందుతోంది. ముఖ్యంగా యుక్తవయస్సులో బాలికలు ఎదుర్కొనే అనేక సవాళ్లను అధిగమించేలా వారికి సరైన దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్య సంరక్షణ, పోషకాహార ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, విద్య పట్ల ఆసక్తి పెంపొందించడం, స్వీయ రక్షణ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సమాజంలో తమ హక్కులపై అవగాహన వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా బాల్యవివాహాల నివారణ, చిన్న వయస్సులో గర్భధారణ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే విధానాలు, సురక్షితమైన భవిష్యత్ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై నిపుణులు బాలికలకు విపులంగా వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, ప్రతి బాలిక తనలోని ప్రతిభను గుర్తించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, విద్యను ఆయుధంగా మలుచుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. బాలికలలో సానుకూల దృక్పథం, స్వయం నిర్ణయ సామర్థ్యం, సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించాలనే సంకల్పం పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అలాగే తల్లిదండ్రులు, ప్రతినిధులు కూడా ఈ



కార్యక్రమంలో వెలుగు ఏపీఎం గోసుకొండ భాస్కర్, అంగన్వాడి సూపర్వైజర్ శివేష,కో ఆప్షన్ సభ్యులు, ఏరుకొండ శ్రీరాములు,వార్డ్ నెంబర్లు చింతల లోకేష్, బోయపల్లి కృష్ణయ్య, ఏరుకొండ భాగ్యలక్ష్మి నగేష్, పాంపాటి విజయకుమార్ , అంగన్వాడి టీచర్లు పాలకూరి విజయ, జీడిమడ్ల శోభ, వివో ఏలు మేకల సునీత, రామసాయం లలిత, సంఘ బంధాల ఓబి కమిటీ జీడిమడ్ల అశ్విని, పల్లె రమణ,సంఘ బంధం -2 కార్యదర్శి చెన్నగోని ఉమా ,గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళా సంఘం సభ్యురాలు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు భాగస్వామ్యం కావడం ద్వారా బాలికలకు మరింత బలమైన ప్రోత్సాహం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. కుటుంబం, పాఠశాల, సమాజం కలిసి బాలికల అభివృద్ధికి తోడ్పడినప్పుడే ఆరోగ్యవంతమైన, విద్యావంతమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన భావితరాన్ని నిర్మించగలమని తెలిపారు.ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమం ద్వారా కిశోర బాలికలు తమ సామర్థ్యాలను వెలికితీసుకుని, అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ పురోగతికి భాగస్వాములు కావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా శిశుభద్రతపై అవగాహన కార్యక్రమం

**ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యక్రమంలో శిశుభద్రత మరియు శిశు రక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం కామారెడ్డి జిల్లాలోనిర్వహించారు.**


**ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరయ్యారు.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( వార్త సంధ్య ) :** ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడం, బాల్య వివాహాల నిర్మూలన, పిన్న వయసులో గర్భధారణల నివారణ, పరారీలో ఉన్న పిల్లల రక్షణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే శిశు సంరక్షణ సంస్థలోని పిల్లలకు ధృవపత్రాల పంపిణీతో పాటు ఆడపిల్లలకు సైకిళ్లు అందజేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, పిల్లల భద్రత మరియు భవిష్యత్తు పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మాదక ద్రవ్యాల ప్రభావం పిల్లల జీవితాలను నాశనం చేస్తుందని, వాటి నివారణకు సమాజం మొత్తం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు ఇంకా కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, అటువంటి ఘటనలను పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పిన్న వయసులో గర్భధారణలు బాలికల ఆరోగ్యానికి హానికరమని, విద్యపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం పిల్లల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని, ప్రతి అర్హుడికి అవి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, పిల్లల రక్షణలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అవగాహన కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు. బాల్య వివాహాలు, పిన్న




వయసులో గర్భధారణలను అరికట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేస్తున్నామని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. శిశు సంరక్షణ సంస్థల్లో ఉన్న పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించి, వారు సమాజంలో మంచి స్థాయికి ఎదగడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిత రామచంద్రన్ ఉమెన్స్ వెల్ఫేర్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అడిషనల్ కలెక్టర్,విక్టర్,మధుమోహన్, మున్సిపల్ ఛైర్ పర్సన్,ఇప్ప ఉమా శ్రీనివాస్ , గ్రంధాలయ చైర్మన్, మద్దిచంద్ర కాంత్,అధికారులు, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## రెడీ టు సర్వ్' ఫౌండేషన్ - అమ్మ హెల్పింగ్ హ్యాండ్ సంస్థల నిర్వహణ



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,ఏప్రిల్ 28:** ఆకలితో ఉన్న పేదలకు, ఆసుపత్రుల్లో రోగుల సహాయకులకు అండగా నిలిచేందుకు 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి వద్ద వద్ద అమ్మ హెల్పింగ్ హ్యాండ్ సంస్థతో కలిసి ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఆసుపత్రులకు వచ్చిన సుమారు 300 మందికి పైగా పేదలకు, రోగుల సహాయకులకు పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందించారు. దూరప్రాంతాల నుండి చికిత్స కోసం వచ్చి, ఆకలితో అల్లాడుతున్న వారికి ఈ కార్యక్రమం ఎంతో ఊరటనిచ్చింది. ఈ సేవా కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులతో పాటు పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ.. "మేము ప్రతి వారం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఆకలి లేని సమాజమే మా లక్ష్యం. ఈ సత్కార్యంలో భాగస్వాములు కావాలనుకునే దాతలు, వాలంటీర్లు ముందుకు రావాలి" అని కోరారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 28:** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీరు మరియు శీతల పానీయాలు అందించేందుకు నాగోల్ డివిజన్ భారస పార్టీ యువ నాయకులు పోచంపల్లి రాజేందర్ రెడ్డి ముందుకు వచ్చి స్థానికంగా సాయినగర్ కాలనీ,నాగోల్ రిలయన్స్ ఫ్రెష్,జైపూరి కాలనీ,ఆనంద్ నగర్ చౌరస్తా వద్ద చలివేంద్రాలు నెలకొల్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సుధీర్ రెడ్డి పాల్గొని సాయి నగర్ వద్ద చలివేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చలివేంద్రం ద్వారా రోజువారీగా ప్రయాణించే ప్రజలు, కార్మికులు, ఆటో డ్రైవర్లు,పాదచారులకు చల్లని తాగునీరు,మజ్జిగ వంటి పానీయాలు ఉచితంగా అందించ బడతాయి. ప్రజలు కూడా ఈ సేవను వినియోగించుకోవాలని,అలాగే ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వేసవికాలం ముగిసే వరకు ఈ చలివేంద్రం కొన సాగించ బడుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా పోచంపల్లి రాజేందర్ రెడ్డి ని అభినందించారు.ఈ కార్య క్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,డివిజన్ అధ్యక్షులు తూర్పటి చిరంజీవి,శ్యామ్ సుందర్,గుత్తా భాస్కర్ రెడ్డి మరియు పలువురు నాయకులు,యువకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాదులో పాస్ పోర్ట్ మెగా మేళా... ఎప్పుడంటే...!

**పాస్‌పోర్ట్ దరఖాస్తుదారుల కోసం మే 9న ప్రత్యేక మేళా**

**హైదరాబాద్ రీజియన్‌లో 4,000 అదనపు స్లాట్ల విడుదల**


**8-10 రోజుల నిరీక్షణ సమయాన్ని తగ్గించడమే లక్ష్యం**

**మే 4 నుంచి కరీంనగర్ పీఎస్‌కే సామర్థ్యం పెంపు**



పాస్‌పోర్ట్ దరఖాస్తు దారులకు హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్ట్ కార్యాలయం (ఆర్పీవో) శుభవార్త చెప్పింది. వేసవిలో పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచు కుని, అపాయింట్‌మెంట్ల కోసం నిరీక్షణ సమయాన్ని తగ్గించేందుకు మే 9న ప్రత్యేకంగా "పాస్‌పోర్ట్ మేళా" నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ మేళాలో భాగంగా నార్మల్ కేటగిరీ కింద 4,000 అదనపు అపాయింట్‌మెంట్ స్లాట్లను విడుదల చేస్తున్నట్లు హైదరాబాద్ ఆర్పీవో జె. స్నేహజ తెలిపారు. హైదరాబాద్ పరిధిలోని బేగంపేట, ఎంజీబీఎస్ మెట్రో, రాయదుర్గం పీఎస్‌కేలకు 3,100 స్లాట్లు, కరీంనగర్, నిజామాబాద్ పీఎస్‌కేలకు 900 స్లాట్లు కేటాయించారు. ఈ అదనపు స్లాట్లు తత్కాల్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ (పీసీసీ) సేవలకు వర్తించవని స్పష్టం చేశారు. ప్రస్తుతం 8 నుంచి 10 రోజులుగా ఉన్న అపాయింట్‌మెంట్ నిరీక్షణ కాలాన్ని 5 నుంచి 7 రోజులకు తగ్గించడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమని స్నేహజ వివరించారు. సేవల సామర్థ్యాన్ని పెంచడంలో భాగంగా, మే 4 నుంచి కరీంనగర్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పీఎస్‌కే) రోజువారీ అపాయింట్‌మెంట్ల సామర్థ్యాన్ని 220 నుంచి 400కి పెంచుతున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తుదారులు అధికారిక వెబ్‌సైట్ జూఖుంంజూశీతీ‍ఱఅఏఱఖు.ప్రశీజ.ఱఅ ద్వారా ఆన్‌లైన్‌లో స్లాట్లను బుక్ చేసుకోవాలని సూచించారు.

## రెండేళ్లలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు మోక్షం: మంత్రి నిమ్మల



ఉత్తరాంధ్ర ప్రాంతంలోని 11 కీలక సాగునీటి ప్రాజెక్టులను రానున్న రెండేళ్లలో పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. ఇందుకోసం రూ.2 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. విజయవాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి నిన్న అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన అనంతరం మంత్రి ఈ వివరాలు తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఉత్తరాంధ్రలో కొత్తగా 2.69 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుండగా, మరో 2.49 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని వివరించారు. కరవు పీడిత ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూరే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషితో వంశధార ట్రైబ్యునల్-2021 తీర్పు గెజిట్‌లో ప్రచురితమైందని మంత్రి తెలిపారు. "కేంద్ర మంత్రులు, జలశక్తి అధికారులతో సీఎం తరచూ సంప్రదింపులు జరిపి ఇది సాధించారు. ఫలితంగా శ్రీకాకుళం జిల్లాలో నేరడి బ్యారేజీ నిర్మాణానికి ఉన్న అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి" అని నిమ్మల పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేలా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## అధిక వడ్డీ ఆశ చూపి రూ.6.5 కోట్ల మోసం..
# వనస్థలిపురంలో మహిళ అరెస్ట్

**హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్, చిట్టీల పేరుతో భారీ మోసం**

**అధిక వడ్డీ ఆశ చూపి సుమారు రూ.6.5 కోట్ల వసూలు**

**బడ్డం జ్యోతి అనే మహిళను అరెస్ట్ చేసిన వనస్థలిపురం పోలీసులు**

**విచారణలో నేరం ఒప్పుకున్న నిందితురాలు**



రియల్ ఎస్టేట్ పెట్టుబడులు, చిట్టీల పేరుతో అధిక వడ్డీ ఆశ చూపి సుమారు రూ.6.5 కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడిన మహిళను హైదరాబాద్ వనస్థలిపురం పోలీసులు అరెస్ట్ చేశారు. వనస్థలిపురం సీఐ ఎస్. రవిబాబు వెల్లడించిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కొహెడకు చెందిన బడ్డం జ్యోతి (48), గత 9 ఏళ్లుగా వనస్థలిపురం కమలానగర్‌లో నివాసం ఉంటోంది. జ్యోతి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానని నమ్మించి, పెట్టుబడులపై 10 శాతం వరకు వడ్డీ ఇస్తానని పలువురిని ఆకర్షించింది. దీనితో పాటు పరిచయస్తులతో చిట్టీలు కూడా నడిపించింది. మొదట్లో చెప్పినట్లుగానే లాభాలు, వడ్డీలు చెల్లించడంతో ఆమెను అందరూ నమ్మారు. ఇదే అదనుగా 2020 నుంచి వనస్థలిపురం పరిధిలో సుమారు 10 మంది బాధితుల నుంచి రూ.6.5 కోట్లకు పైగా వసూలు చేసింది. ఆ తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వకుండా ముఖం చాటేయడంతో, మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిన్న రాత్రి నిందితురాలిని అరెస్ట్ చేశారు. విచారణలో మరికొందరి నుంచి కూడా ఇదే విధంగా డబ్బులు వసూలు చేసినట్లు జ్యోతి ఒప్పుకుందని పోలీసులు తెలిపారు. ఎల్బీనగర్ జోన్ డీసీపీ డా.బి. అనురాధ, వనస్థలిపురం ఏసీపీ పి. కాశీరెడ్డి పర్యవేక్షణలో నిందితురాలిని అరెస్ట్ చేసి, కోర్టు ఆదేశాలతో రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవిబాబు వివరించారు.

## తెలంగాణలో ఆస్తుల రిజిస్ట్రేషన్ భారం..
## మే మొదటి వారం నుంచి కొత్త విలువలు అమలు!



తెలంగాణలో ఇల్లు లేదా భూమి కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది ముఖ్యమైన వార్త. రాష్ట్రంలో వ్యవసాయ భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాల రిజిస్ట్రేషన్ల కోసం నిర్ధారించిన ప్రభుత్వ మార్కెట్ విలువలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సవరించిన ఈ కొత్త విలువలు మే మొదటి వారం నుంచే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో ఆస్తుల కొనుగోలుదారులపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం గణనీయంగా పెరగనుంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని వనరుల సమీకరణపై ఏర్పాటైన కేబినెట్ ఉపసంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గత శుక్రవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆమోదించారు. మార్కెట్ విలువలను సవరించి, కొత్త రేట్లను అమలు చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు, సాంకేతిక ఏర్పాట్లు చేయాలని రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖను కేబినెట్ ఉపసంఘం ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడం, ప్రభుత్వ మార్కెట్ విలువలకు, బహిరంగ మార్కెట్‌లో ఉన్న వాస్తవ ధరలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడం ఈ పెంపు వెనుక ప్రధాన ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు. ఈ చర్య ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో నల్లధనం లావాదేవీలు తగ్గి, పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సవరణ ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖకు అదనంగా సుమారు రూ.2,000 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. డిసెంబర్ 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ విలువల సవరణ చేపట్టడం ఇదే తొలిసారి. గతంలో 2021లో బీఆర్ఎస్ ప్రభుత్వం విలువలను సవరించింది. వాస్తవానికి, ఏడాది క్రితమే విలువలను పెంచాలని భావించినా, రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న మందగమనం కారణంగా ఆ ప్రతిపాదనను వాయిదా వేశారు.

## పెట్రోల్.. డీజిల్ ధరల పెంపులేదన్న కేంద్రం.. నమ్మొచ్చా? గతంలో ఏం జరిగింది?

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే దేశవ్యాప్తంగా పెట్రోలు, డీజిల్ ధరలు పెరుగుతాయి- ఏనలుగురు కలిసిని ఇదే మాట వినిపిస్తోంది. గురూ.. బుధవారం సాయంత్రం ఏ క్షణమైనా పెట్రోల్ రేట్లు పెరుగుతాయంటగా- ఏ ఇద్దరు మిత్రులు కలిసినా.. ఇదే మాట. మొత్తంగా.. దేశంలో పెట్రోలు, డీజిల్ ధరల పెంపుపై సర్వత్రా చర్చ సాగుతోంది. దీనికి ప్రధాన కారణం.. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు కొనసాగుతుండడం.. ముఖ్యంగా ఇంధన సరఫరాకు హోర్ముజ్ జలసంధిలో ఏర్పడిన ఇబ్బందులు.. తద్వారా దేశంపై పడుతున్న ప్రభావం. ఫలితంగా పలు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ కోసం ముందస్తు కొనుగోళ్లు కూడాపెరిగాయి. ఇంకోవైపు.. బంకుల యజమానులు కూడా ఈ విషయంలో దోబూచులాడుతున్నారన్న చర్చ ఉంది. బుధవారం సాయంత్రంతో పశ్చిమ బెంగాల్‌లోని 142 నియోజ కవర్గాల పోలింగ్ పూర్తికానుంది. దీంతో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ కూడా ముగియనుంది. ఇక, ఇప్పట్లో ఎలాంటి ఎన్నికలు లేవు. ఈ పరిణామాల క్రమంలోనే దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలు పెంచేందుకు కేంద్రం సమాయత్తమైందన్న చర్చ జోరుగా తెరమీదికి వచ్చింది. దీనికి మరో కారణం.. అధిక ధరలకు కేంద్రం కూడా ఇంధనాన్ని కొనుగోలు చేయడమే. ఈ క్రమంలో దేశంలో ఒక ప్యానిక్ సిట్యుయేషన్ అయితే నెలకొంది. దీనిపై కేంద్రం తాజాగా వివరణ ఇచ్చింది. పెట్రోలు, డీజిల్ ధరలను పెంచే ఉద్దేశం కానీ.. ఆ తరహా ప్రతిపాదన కాదనీ పేర్కొంది. కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి.. తాజాగా మంగళవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న ప్యానిక్ తమకు కూడా తెలిసిందని.. అయితే, ఎలాంటి పెంపు ఉండదని ఆ ప్రతిపాదన కూడా లేదని వ్యాఖ్యానించారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ నిల్వలు.. సమృద్ధిగా ఉన్నాయన్నారు. --ఇప్పటి వరకు ధరల



పెంపుపైఎలాంటి ప్రతిపాదనా కేంద్రం వద్ద లేదు. అయితే..ఈ వ్యవహారాన్ని నమ్మే విషయంలో గత అనుభవాలను పరిశీలిస్తే.. అనేక అనుమానాలు తెరమీదికి వస్తున్నాయి. గత ఏడాది జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ కేంద్రం పెట్రోల్ ధరలను పెంచేది లేదని తెలిపింది. కానీ, ఎన్నికలు ముగిసిన రెండు గంటల్లోనే లీటరుకు రూ.2 చొప్పున పెంచారు. అదేవిధంగా కర్ణాటక ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఇలానే పెంచారు. దీంతో ధరల పెంపు విషయంపై అప్పటికప్పుడు నిర్ణయం తీసుకునే అవకాశం కూడా ఉంటుంది. పైగా.. పెట్రోలియం శాఖ కార్యదర్శి చేసిన వ్యాఖ్యల్లోనే సందిగ్ధత ఉంది. --ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిపాదన లేదు-- అన్నారు. అంటే.. ఎన్నికలు ముగిసిన తర్వాత.. ఉండదని చెప్పలేదు. సో.. మొత్తానికి ఇదొక సందిగ్ధమైన పరిస్థితి.

# ఏపీలో వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే రె-ఢీ-.. !

ఎన్నికలకు రెండున్నర సంవత్సరాలకు పైగా సమయం ఉంది. పైగా వారంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలే. అయినప్పటికీ వచ్చే ఎన్నికలపై ఇప్పటి నుంచే కొందరు ఎమ్మెల్యేలు దృష్టి పెట్టారు. గత ఎన్నికల్లో తమ సొంత ప్రాంతాలను కాదని వేరే ప్రాంతాలకు వెళ్లి వేరే నియోజకవర్గాలకు వెళ్లి పోటీ చేశారు. దీంతో ఇప్పుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో.. వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేస్తే తమ పరిస్థితి ఏమిటి అన్నది కొంతమంది ఎమ్మెల్యేలకు దిగులు పట్టుకుంది. ఇది వాస్తవం కూడా. గత ఎన్నికల్లో అంటే కూటమి ప్రభావం ఉంది. వైసీపీపై ప్రజల్లో వ్యతిరేకత కూడా ఉంది. కాబట్టి ఎవరు పోటీ చేశారు.. ఎవరు నిలబడ్డారు.. అన్నది కూడా కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్లు గమనించలేదు. కేవలం పార్టీ గుర్తులు, పార్టీ అధినేతలను చూసి వారు ఓటేశారు. కానీ వచ్చే ఎన్నికల నాటికి ఈ పరిస్థితి రిపీట్ అవుతుందా అంటే కష్టం. ఎందుకంటే ఐదు సంవత్సరాల పరిపాలన కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుంది. ఎంతో కొంత వ్యతిరేకత ఏ ప్రభుత్వం పైన అయినా ఉంటుంది. దీనికి చంద్రబాబు మాత్రం అతీతులు కారు. ూశ్రీంశీ =ఝుఎ - అమరావతికి కేంద్రం మరో వరం.. పనులు చకచకా! ూఎజవశ్రీఱంవఎవత్ గత 2019 ఎన్నికల్లో ఓడిపోయిన విషయం గుర్తుండే ఉంటుంది కదా. ఈ నేపథ్యంలో ఇప్పుడు చాలామంది ఎమ్మెల్యేలు తమ తమ సొంత నియోజకవర్గాలపై దృష్టి పెట్టారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఒకవైపు పనులు చేస్తూనే.. ఎందుకైనా మంచిది అని తమ సొంత నియోజకవర్గాలపై ఒక అడుగు వేశారు. ఇటువంటి వారిలో మాజీ మంత్రులు ఉన్నారు. సీనియర్ నాయకులు కూడా ఉన్నారు. వీరంతా తరచుగా తమ తమ సొంత నియోజకవర్గంలో పర్యటించడంతోపాటు అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా తమ అనుచరుల ద్వారా తెలుసుకుంటున్నారు. అంతేకాదు స్థానిక ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను వీరు నిరంతరం తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు.



తద్వారా వచ్చే ఎన్నికల్లో తమ సొంత నియోజకవర్గంలో పోటీ చేస్తే తమ గ్రాఫ్ ఏ విధంగా ఉంటుందన్న విషయాన్ని ఇప్పటినుంచి లెక్కలు కట్టుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఈ జాబితాలో మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్యే కళా వెంకట్రావుతో పాటు సీనియర్ నాయకులు, జూనియర్ ఎమ్మెల్యేలు ఇలా అనేకమంది ఉన్నారు. వీరందరి లక్ష్యం.. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించటం. అయితే తమది కానీ నియోజకవర్గంలో మళ్లీ పోటీ చేస్తే వ్యతిరేకత మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇది తమకు మైనస్ గా మారుతుందని భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు తమ తమ సొంత నియోజకవర్గాలకు వెళ్లి పోటీ చేసి మరోసారి గెలుపు గుర్రం ఎక్కి దిశగా ఆలోచన చేస్తున్నారు. అప్పుడు ఎంత వ్యతిరేక ప్రభావం ఉన్నప్పటికీ.. సొంత నియోజకవర్గంలో సొంత అనుచరులు సొంత సామాజిక వర్గం తమకు సానుకూలంగా వ్యవహరించే అవకాశం ఉంటుందని నాయకులు అంచనా వేస్తున్నారు. మరి దీనికి ఎటువంటి పరిస్థితులు వస్తాయి.. పార్టీ అధినేత చంద్రబాబు ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారు అనేది చూడాలి.

## టెక్నాలజీతో ట్రీట్‌మెంట్... అపోలో హాస్పిటల్స్ స్మార్ట్ ఫెసిలిటీ ఓపెన్!


హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్ హబ్‌గా మారుతున్న తరుణంలో, అపోలో హాస్పిటల్స్ మరో ముందడుగు వేసింది. గచ్చిబౌలిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన 76వ హాస్పిటల్‌ను ప్రారంభించింది. ఏఐ పవర్డ్ ట్రీట్‌మెంట్, డిజిటల్ సిస్టమ్స్‌తో రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ 400 పడకల స్మార్ట్ హాస్పిటల్ అందుబాటులోకి వచ్చింది. వైద్య రంగంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, సామాన్యులకు కూడా కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేసే దిశగా అపోలో ఈ భారీ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో అపోలో గ్రూప్ తన 76వ ఆసుపత్రిని అత్యంత వైభవంగా ప్రారంభించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కొత్త స్మార్ట్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అపోలో గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి, శోభన కామినేని, డాక్టర్ సంగీత రెడ్డితో పాటు యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఇక తెలంగాణలో అపోలో గ్రూప్‌కు ఇది ఐదో హాస్పిటల్ కావడం విశేషం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వైద్యం కోసం ప్రపంచ దేశాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు వస్తున్నారని, ఇది మన నగరానికి గర్వకారణమని కొనియాడారు. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే రోగుల సౌకర్యార్థం అంతర్జాతీయ విమాన సర్వీసులను పెంచాలని కేంద్ర విమానయాన శాఖను కోరినట్లు ఆయన తెలిపారు. తక్కువ ధరకే నాణ్యమైన వైద్యాన్ని సామాన్యులకు అందిస్తున్న అపోలో సంస్థను ఆయన



అభినందించారు. ఈ కొత్త ఆసుపత్రి కేవలం భవనం మాత్రమే కాదు, ఇదొక 'స్మార్ట్' సెంటర్. ఇక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రోగుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తారు. డిజిటల్ సిస్టమ్స్ ద్వారా డాక్టర్లు ఎప్పటికప్పుడు రిపోర్టులను చెక్ చేయవచ్చు. అత్యుత్తమ ఐసీయూ మౌలిక సదుపాయాలు, ఎమర్జెన్సీ సేవల కోసం ప్రత్యేక విభాగాలు ఇక్కడ ఉన్నాయి. రోగుల ప్రైవసీకి, సౌకర్యానికి పెద్దపీట వేస్తూ గ్లోబల్ సేఫ్టీ ప్రోటోకాల్స్‌ను ఇక్కడ అమలు చేస్తున్నారు. డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి మాట్లాడుతూ.. వ్యాధి వచ్చాక వైద్యం చేయడం కంటే, రాకుండా చూసుకోవడమే ముఖ్యమని చెప్పారు. ఇందులో భాగంగా నానక్‌రామ్‌గూడ పరిసర ప్రాంత ప్రజల కోసం ఒక గొప్ప ప్రకటన చేశారు. ప్రతి ఆదివారం 10,000 మందికి ఉచితంగా హెల్త్ స్క్రీనింగ్ టెస్టులు చేస్తామని ప్రకటించారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలన్నదే తమ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఉపాసన కామినేని కొణిదెల కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. పని చేసే తల్లులకు అపోలో వంటి సంస్థలు ఇచ్చే మద్దతు చాలా గొప్పదని ఆమె అన్నారు. డాక్టర్ సంగీత రెడ్డి తనకు మెంటార్‌గా ఉండి, హెల్త్‌కేర్ రంగంలో ముందుకు నడిపిస్తున్నారని ఉపాసన పేర్కొన్నారు. అపోలో ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో తమ వంతు కృషి చేస్తామని ఆమె వెల్లడించారు. సాంకేతికత ఎంత పెరిగినా, వైద్యంలో మానవత్వం ఉండాలనేది అపోలో సిద్ధాంతం. ఈ కొత్త స్మార్ట్ హాస్పిటల్ హైదరాబాద్ వాసులకే కాకుండా, పొరుగు రాష్ట్రాల వారికి కూడా వరంగా మారనుంది. అత్యాధునిక ఏఐ టెక్నాలజీ మరియు నిపుణులైన డాక్టర్ల సేవలతో, అపోలో మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. త్వరలోనే ఈ హాస్పిటల్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి వేలమందికి ప్రాణదానం చేయనుంది.

## గగనతల రక్షణకు భారత్ కు మరో ఆయుధం.. వచ్చే నెలలో పంపించనున్న రష్యా.. శత్రువులకు వణుకు!

భారత్-రష్యా మైత్రి అంటే ఎలాంటిదో చెప్పడం కష్టం.. ప్రపంచంలో ఏ దేశానికి ఇవ్వని విలువను రష్యా భారత్ కు ఇస్తుంది. ఇరు దేశాల మధ్య ఉన్న మైత్రి అంత బలంగా ఉంటుంది. ఒక వైపు ఉక్రెయిన్ తో యుద్ధం జరుగుతున్నా.. అంతర్జాతీయంగా సరఫరా గొలుసులో ఇబ్బందులు ఉన్నప్పటికీ, రష్యా అత్యంత శక్తివంతమైన ూ-400 ట్రయంఫ్ క్షిపణిని భారత్ కు అందించడం రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలకు నిదర్శనం. వచ్చే నెలలో భారత్ కు చేరుకోబోయే నాలుగో యూనిట్ భారత రక్షణ కవచాన్ని మరింత పటిష్ఠం చేయబోతోంది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) తన అమ్ములపొదిలోకి మరో శక్తివంతమైన ఆయుధాన్ని చేర్చుకోబోతోంది. రష్యా నుంచి



దిగుమతి చేసుకుంటున్న ఐదు ఎస్-400 యూనిట్లలో నాలుగోది వచ్చే నెలలో భారత్‌కు చేరనుంది. సుమారు ?35,000 కోట్లకు పైగా విలువైన ఈ ఒప్పందంలో భాగంగా ఇప్పటికే మూడు యూనిట్లను రష్యా భారత్ కు ఇచ్చింది. వీటిని చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో వ్యూహాత్మకంగా మోహరించారు. ఇప్పుడు రాబోయే నాలుగో యూనిట్‌ను రాజస్థాన్ సెక్టార్‌లో మోహరించడం ద్వారా పశ్చిమ సరిహద్దులో నిఘాను వంద శాతం పటిష్ఠం చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఎస్-400 ఎందుకింత స్పెషల్.. ప్రపంచంలోనే అత్యుత్తమ గగనతల రక్షణ వ్యవస్థ (ఎయిర్ డిఫెన్స్ సిస్టం)గా దీనికి గుర్తింపు ఉంది. అమెరికాకు చెందిన 'పాట్రియాట్' వ్యవస్థ కంటే ఇది ఎంతో మెరుగైనదని రక్షణ నిపుణులు చెబుతుంటారు. ఇది 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రు విమానాలు, బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లను సెకన్ల వ్యవధిలో గుర్తించి కూల్చివేయగలదు. ఒకేసారి దాదాపు 100 లక్ష్యాలను ట్రాక్ చేయడమే కాకుండా, అందులో అత్యంత ప్రమాదకరమైన 36 లక్ష్యాలపై ఏకకాలంలో దాడులు చేయగల సామర్థ్యం దీని సొంతం. ఇందులో షార్ట్, మిడ్, లాంగ్ రేంజ్ క్షిపణులు ఉంటాయి. దీనివల్ల శత్రువు ఏ ఎత్తులో వచ్చినా వీటి నుంచి తప్పించుకోవడం దాదాపు అసాధ్యం. ూశ్రీంశీ =ఝుఎ - నువ్వు 'సింగం' అయితే.. నేను 'పుష్ప': ఐపీఎస్‌కు నేత వార్నింగ్ వ్యూహాత్మక మోహరింపు.. రష్యా వచ్చే నెల అందజేసే నాలుగో యూనిట్‌ను రాజస్థాన్‌లో మోహరించాలని ఆర్మీ వర్గాలు తెలిపాయి. రాజస్థాన్ సరిహద్దు నుంచి పాకిస్థాన్ లోపలి భూభాగాలను, ముఖ్యంగా వారి ఎయిర్ బేస్‌లను మనం నిరంతరం పర్యవేక్షించవచ్చు. శత్రు విమానం వారి గడ్డపై టేకాఫ్ అయిన నిమిషంలోనే మన రాడార్లకు చిక్కిపోతుంది. ఇటీవల సరిహద్దుల్లో డ్రోన్ల ద్వారా ఆయుధాల రవాణా పెరుగుతోంది. ఎస్-400 లోని అత్యాధునిక రాడార్లు చిన్నపాటి డ్రోన్లను గుర్తించి నాశనం చేయగలవు. అమెరికా ఆంక్షలను కాదని భారత్ సాహసం రష్యా నుంచి ఆయుధాలు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా 'కాట్సా' చట్టం విధిస్తుంది. అయినప్పటికీ భారత్ తన జాతీయ భద్రత దృష్ట్యా అమెరికా ఒత్తిళ్లను తట్టుకొని ఈ ఒప్పందాన్ని చేసుకుంది. ఇది భారత స్వతంత్ర విదేశీ విధానానికి నిదర్శనం. వచ్చే నవంబర్‌లో ఐదో యూనిట్ కూడా వస్తే, లడఖ్ నుంచి కన్యాకుమారి వరకు భారత గగనతలం అజేయమైన కోటలా మారుతుంది. ూ-400ను మనం దిగుమతి చేసుకుంటున్నప్పటికీ, ఇదే తరహాలో భారత్ సొంతంగా 'కుషా' (ప్రాజెక్టు కుషా) పేరుతో సుదూర పరిధి క్షిపణి రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. రాబోయే ఐదేళ్లలో ఇలాంటి వ్యవస్థల కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం భారత్ కు ఉండదు. ూ-400 రాకతో మన సైనికుల మనోధైర్యం పెరగడమే కాకుండా, ప్రత్యర్థులు మన సరిహద్దుల వైపు చూడాలంటేనే భయపడతారు.

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

### చెరకు రసం..

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

### పోషకాల్లో ఏది బెస్ట్..?

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

### ఎవరికి ఏది సరిపోతుంది?

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు



అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.



# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.

### 1 / 5

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

### 2 / 5

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

### 3 / 5

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

### 4 / 5

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండివెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

# "క్రెడిట్ కార్డు ఖర్చులు" తగ్గించుకోవాలా?

**ఈ 5 బెస్ట్ టిప్స్ తెలుసుకోవాల్సిందే!**

**క్రెడిట్ కార్డు వాడుతున్నారా?**

**ఇలా ఖర్చులు తగ్గించుకోండి!**

**అలా క్రెడిట్ స్కోర్ మెరుగుపరచుకోండి!**




నేటి డిజిటల్ యుగంలో రోజువారీ ఆర్థిక కార్యకలాపాల కోసం క్రెడిట్ కార్డుల వినిమోగం బాగా పెరిగింది. నెలవారీ యుటిలిటీ బిల్లుల చెల్లింపు నుంచి ఆన్‌లైన్ షాపింగ్ పేమెంట్ వరకు ఎక్కువ మంది క్రెడిట్ కార్డులనే ఉపయోగిస్తున్నారు. అంతేకాదు, కంపెనీలు అందిస్తున్న రివార్డు పాయింట్లు, ఆఫర్లకు ఆకర్షితులై చాలా మంది ఒకటికి మించి క్రెడిట్ కార్డులు తీసుకుంటున్నారు. అయితే, చేతిలో ఎక్కువ కార్డులు ఉంటే అత్యవసర సమయాల్లో యూజ్ అవుతాయన్న మాట వాస్తవమే కానీ.. వాటిని వినియోగించడంలో చిన్నపాటి నిర్లక్ష్యం, అజాగ్రత్తగా ఉన్నా అప్పుల ఊబిలోకి కూరుకుపోవడం ఖాయమంటున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలోనే క్రెడిట్ కార్డు ఖర్చులు కంట్రోల్‌లో ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమంటున్నారు. ముఖ్యంగా ఈ ఐదు అంశాల విషయంలో జాగ్రత్తగా ఉంటే క్రెడిట్ కార్డు ఖర్చులు తగ్గించుకోవడమే కాకుండా క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచుకోవచ్చంటున్నారు. మరి, అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**1. క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో :**

మీ క్రెడిట్ కార్డు ఖర్చులు కంట్రోల్‌లో ఉన్నాయా? లేదా అని చూపించేదే క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో. అంటే, ఇది క్రెడిట్ కార్డు పరిమితిలో ఎంత శాతం క్రెడిట్ వాడుకున్నారో తెలియజేస్తుంది. క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో పెరిగితే మీ క్రెడిట్ స్కోర్ తగ్గిపోతుంది. అలా జరగకూడదంటే క్రెడిట్ యూసేజ్ ఎప్పుడూ లిమిట్‌లో ఉండేలా చూసుకోవాలంటున్నారు నిపుణులు. అందుకోసం మీరు చేయాల్సిందల్లా క్రెడిట్ కార్డు ఖర్చులు పెరగకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు.

**2. నెలవారీ ఖర్చులపై లిమిట్ :**

క్రెడిట్ కార్డు ఖర్చులు పెరగకుండా ఉండాలంటే మీరు చేయాల్సిన మొదటి పని నెలవారీ ఖర్చులపై లిమిట్ పెట్టుకోవడం. మీ జీతం లేదా ఆదాయం ఆధారంగా ప్రతి నెలా ఎంత ఖర్చు చేస్తే ఆన్‌టైమ్‌లో తిరిగి చెల్లించగలరో ముందే నిర్ణయించుకోవాలి. ఫలితంగా క్రెడిట్ కార్డు ఖర్చులు పెరగకుండా జాగ్రత్త పడొచ్చు. అలాగే, వారానికి ఒక్కసారైనా మీ కార్డు ట్రాన్సక్షన్స్ చెక్ చేస్తుండాలి. ఇలా చేయడం ద్వారా అదనపు ఖర్చులు జరగకుండా అన్ని మీ బడ్జెట్ పరిధిలోనే ఉండేలా చూసుకోవచ్చంటున్నారు నిపుణులు.

**3. బిల్లు చెల్లింపు :**

నెల నెలా డ్యూ డేట్‌కు ముందే క్రెడిట్ కార్డు బిల్లు మొత్తాన్ని పూర్తిగా చెల్లించేలా చూసుకోవాలి. దీనివల్ల క్రెడిట్ స్కోర్ పెరగడమే కాకుండా జరిమానా రుసుముల నుంచి తప్పించుకోవచ్చంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మినిమం డ్యూ పేమెంట్ ట్రాప్‌లో అస్సలు పడకుండా జాగ్రత్త పడాలి. ఒకవేళ టైమ్‌కు బిల్లు చెల్లించకుండా మినిమం డ్యూ పేమెంట్ ట్రాప్‌లో పడ్డారంటే మీపై 35శాతానికి పైగా వడ్డీ భారం పడుతుందని గుర్తుంచుకోవాలి.

**4. క్రెడిట్ లిమిట్ :**

మీరు క్రెడిట్ కార్డు వాడుతున్నట్లయితే మీ క్రెడిట్ లిమిట్‌లో గరిష్ఠ పరిమితి దాటకుండా చూసుకోవాలి. వీలైనంత వరకు 30 శాతం కంటే తక్కువే ఖర్చు చేసేలా ప్లాన్ చేసుకోవాలి. అంటే, ఉదాహరణకు మీ క్రెడిట్ కార్డు లిమిట్ రూ.1 లక్ష ఉంటే 30వేల రూపాయలలోపే వాడుకుంటే బెటర్. దీని వల్ల మీ క్రెడిట్ స్కోర్ వేగంగా మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు.

**4. ఎక్కువ కార్డులు వద్దు :**

ప్రస్తుతం చాలా మంది రివార్డు పాయింట్లు, ఆఫర్లకు ఆకర్షితులై నాలుగైదు క్రెడిట్ కార్డులు వాడుతున్నారు. అలా వాడడం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉండొచ్చంటున్నారు నిపుణులు. అందుకే, వీలైనన్ని తక్కువ క్రెడిట్ కార్డులు వాడటం మంచిదంటున్నారు. ఎందుకంటే, ఎక్కువ కార్డులు ఉంటే ఖర్చులు కూడా ఎక్కువగా చేసే అవకాశం ఉంటుంది. అదే ఒకట్రెండు క్రెడిట్ కార్డులు మాత్రమే ఉంటే ఖర్చులు అదుపులో ఉంటాయి. అలాగే, బిల్ పేమెంట్ కూడా టైమ్‌కు చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచిస్తున్నారు.ఇక చివరగా క్రెడిట్ కార్డును బాధ్యతాయుతంగా యూజ్ చేసినప్పుడే ఖర్చులు కంట్రోల్‌లో ఉండడంతో పాటు మీ సాధారణ డెబిట్ కార్డు కంటే మెరుగైన ప్రయోజనాలు పొందడానికి ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు.

# కొత్త "పాన్ కార్డు" రూల్స్ ఇవే

**అప్లికేషన్ నుంచి అప్డేట్ వరకు కీలక మార్పులు!**

**- ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి కొత్త పాన్ నిబంధనలు**

**డేట్ ఆఫ్ బర్త్ ఫ్రూఫ్‌కు ఆధార్‌తోపాటు ఇవి ఉండాల్సిదే!**




భారతీయులకు పాన్ కార్డు ఎంత ముఖ్యమైనదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆధార్, డెబిట్ కార్డుల మాదిరిగానే పాన్ కార్డు కూడా నిత్యం వాడే కార్డుల జాబితాలో చేరిపోయింది. ప్రస్తుతం ఎలాంటి చిన్న ఆర్థిక లావాదేవీ జరపాలన్నా పాన్ చాలా కీలకం. అందుకే, ప్రతి ఒక్కరూ పాన్ కార్డు తీసుకుంటుంటారు. అయితే, కొత్తగా పాన్ కార్డు తీసుకోవాలనుకుంటున్నవారు, ఇప్పటికే ఉన్న కార్డులో వివరాలు మార్చుకోవాలనుకునేవారు ఏప్రిల్ 1, 2026 నుంచి మారిన "పాన్ కార్డు కొత్త నిబంధనలు" తప్పకుండా తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అప్లికేషన్ నుంచి పాత వివరాల సవరణ వరకు ప్రస్తుతం ఉన్న రూల్స్‌ను మరింత కఠినతరం చేసింది కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ). ఇంతకీ, పాన్ విషయంలో తీసుకొచ్చిన ఆ మార్పులేంటో ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం.కొత్త ఆర్థిక సంవత్సరంలో పాన్ కార్డు విషయంలో కొన్ని కీలక సవరణలు చేస్తూ సీబీడీటీ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. న్యూ పాన్ అప్లికేషన్ ప్రాసెస్ నుంచి పాత డీటెయిల్స్ అప్డేట్ వరకు అనేక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా దరఖాస్తుదారుల గుర్తింపు, పుట్టిన తేదీ ధ్రువీకరణ నిబంధనలను కఠినతరం చేసింది. కొత్త పాన్ రూల్స్‌లో భాగంగానే ఇప్పటివరకూ వాడుతున్న పాన్ కార్డు దరఖాస్తు, సవరణలకు సంబంధించిన పాత అప్లికేషన్ ఫామ్స్ రద్దు చేసింది. పాత వాటి స్థానంలో కొత్త అప్లికేషన్ ఫామ్స్ ప్రవేశపెట్టింది.

**కొత్త పాన్ అప్లికేషన్ ఫామ్స్ ఇవే :**

మొన్నటివరకు కొత్తగా పాన్ కార్డుకు అప్లై చేసేవారు 49ఏ, 49ఏఏ ఫారాలను ఉపయోగించేవారు. అయితే, ప్రస్తుతం అవి రద్దు చేస్తూ, వాటి స్థానంలో ఏప్రిల్ 1, 2026 నుంచి నాలుగు కొత్త ఫారాలను తీసుకొచ్చింది కేంద్రం. ఇప్పుడు కొత్తగా అప్లై చేసే పాన్ కార్డు దరఖాస్తుదారులు తమ హోదాను బట్టి కింద పేర్కొన్న ఫారాలను ఎంచుకోవాల్సి ఉంటుంది.

ఫారం 93 : భారతీయ పౌరులు, ప్రవాస భారతీయులు ఈ ఫారం తీసుకొని అప్లై చేయాలి.

ఫారం 94 : సంస్థలు, కంపెనీలు, ట్రస్టులు వంటి భారతీయ సంస్థలు దీన్ని ఎంచుకోవాలి.

ఫారం 95 : ఈ ఫారం విదేశీ పౌరులకు(వ్యక్తులు) వర్తిస్తుంది.

ఫారం 96 : విదేశీ సంస్థలు కొత్త పాన్ కోసం ఈ ఫారం తీసుకోవాలి.

**పాత వివరాల అప్డేట్‌లో కీలక మార్పులు :**

కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఆదాయపు పన్ను నిబంధనలు 2026, రూల్ 158(12) కింద పాన్ సమాచారం లేదా మార్పుల కోసం న్యూ అప్లికేషన్ ఫామ్స్‌ను నోటిఫై చేసింది.ఇప్పటికే పాన్ కార్డు ఉన్న సాధారణ వ్యక్తులు అందులో ఏమైనా డీటెయిల్స్ మార్చుకోవాలనుకుంటే ఇకపై "పాన్ సీఆర్-01" ఫారం తీసుకోవాల్సి ఉంటుంది. అదే, సంస్థల కోసం "పాన్ సీఆర్-02" ఫారాన్ని ఉపయోగించాలి.పాన్ వివరాల సవరణ ఫారంలో దరఖాస్తుదారు పేరు, లింగం, డేట్ ఆఫ్ బర్త్, అడ్రస్, పాస్‌పోర్ట్ నంబరు, ఫోన్ నంబరు, తల్లిదండ్రుల పేర్లు వంటివి కచ్చితంగా నమోదు చేయాలి.పాన్ కార్డుపై తండ్రి లేదా తల్లి పేర్లలో ఎవరి పేరు నమోదు చేయాలనుకుంటున్నారో స్పష్టంగా పేర్కొనాలి.ఆఫ్‌లైన్‌లో ఫారాన్ని సమర్పించేటప్పుడు బ్లాక్ పెన్‌తో, పెద్ద ఆంగ్ల అక్షరాల్లోనే నింపాలని సూచించింది ఆదాయపు పన్ను శాఖ. పాన్ కార్డు పోయిన సందర్భాల్లో అప్లికేషన్‌తోపాటు విధిగా ఖీ×= కాపీని యాడ్ చేసి ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది.

**ఆధార్‌తో పాటు ఇవి ఉండాల్సిదే!**

కొత్త పాన్ కార్డుకు అప్లై చేసేటప్పుడు గుర్తింపు కోసం ఆధార్ కార్డు జీరాక్స్ ఇస్తుంటాం. అయితే, అది కీలకమైనప్పటికీ మారిన నిబంధనల ప్రకారం పుట్టిన తేదీ ధ్రువీకరణకు ఆధార్‌తో పాటు మరికొన్ని పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.డేట్ ఆఫ్ బర్త్ ఫ్రూఫ్ కోసం దరఖాస్తుదారులు ఆధార్‌తో పాటు అదనంగా మున్సిపల్ అధికారులు జారీ చేసిన బర్త్ సర్టిఫికేట్ (ముఖ్యంగా అక్టోబరు 1, 2023 తర్వాత జన్మించిన వారికి ఇది తప్పనిసరి)

**పదో తరగతి మార్కుల సర్టిఫికెట్**

పుట్టిన తేదీ స్పష్టంగా ఉన్న పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఓటర్ గుర్తింపు కార్డు వంటివి సమర్పించాల్సి ఉంటుంది.అన్నింటికంటే ముఖ్యంగా కొత్త పాన్ రూల్స్ ప్రకారం పాన్ కార్డు - ఆధార్ అనుసంధానం తప్పనిసరి. ఇలా జత చేయకపోతే ఇకపై పాన్ కార్డులు పని చేయవని గుర్తుంచుకోవాలి. అందుకే, కొత్తగా పాన్ కార్డు అప్లై చేసుకునేవారు అప్లికేషన్ స్టేజ్‌లోని అన్ని పత్రాల్లో సమాచారం సరిగ్గా ఉండేలా చూసుకుంటే భవిష్యత్తులో పన్నుపరమైన ఇబ్బందులు రాకుండా జాగ్రత్త పడొచ్చని సూచిస్తున్నారు నిపుణులు.

# వార్ ఎఫెక్ట్- వ్యాపారాలకు కేంద్రం చేయూత

**రూ.2.5 లక్షల కోట్లతో క్రెడిట్ గ్యారంటీ స్కీమ్!**

**వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈలకు గుడ్ న్యూస్**

**అవి తీసుకున్న రుణాలకు ప్రభుత్వం పూచీకత్తు**

**క్రెడిట్ గ్యారంటీ స్కీమ్‌కు కేంద్రం రూ.18వేల కోట్లు**

**వ్యాపారాలను గట్టెక్కించేందుకు మోదీ సర్కారు కసరత్తు**



పశ్చిమాసియా యుద్ధం వేళ కీలక నిర్ణయం తీసుకునే దిశగా భారత ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ సైనిక సంక్షోభం వల్ల ప్రభావితమవుతున్న వ్యాపార సంస్థలు, ప్రత్యేకించి సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల (మీవీజుం)కు అండగా నిలిచేందుకు రూ.2.5 లక్షల కోట్లతో క్రెడిట్ గ్యారంటీ స్కీమ్‌ను ప్రకటించాలని కేంద్రం యోచిస్తోంది. దీని ద్వారా గరిష్ఠంగా రూ.100 కోట్ల దాకా రుణాలు తీసుకున్న వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈల తరఫున బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు 90 శాతం క్రెడిట్ గ్యారంటీని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది.ఈ సంక్షోభ తరుణంలో ఆయా వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈలు ఒకవేళ రుణాలను తిరిగి చెల్లించలేని పరిస్థితి ఏర్పడితే క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ ద్వారా చేయూత లభిస్తుంది. వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈలు తీసుకున్న రుణాలకు పూర్తిస్థాయి ప్రభుత్వ అనుబంధ సంస్థ నేషనల్ క్రెడిట్ గ్యారంటీ ట్రస్టీ కంపెనీ (చీజ+ుజ) పూచీకత్తును అందిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ స్కీంకు దాదాపు రూ.17వేల కోట్ల నుంచి రూ.18వేల కోట్లను కేంద్ర ప్రభుత్వమే సమకూరుస్తుందని చెప్పాయి.

**కొవిడ్ కాలంలోనూ 'ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్'**

కొవిడ్-19 విపత్తు కాలంలోనూ మోదీ సర్కారు అమల్లోకి తెచ్చిన ఇదే విధమైన స్కీం బాగా సక్సెస్ అయిందని, ఎన్నో వ్యాపారాలు మునిగిపోకుండా కాపాడిందని, వాటి అప్పులను తీర్చిందని ప్రభుత్వ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా 2020 మేలో కేంద్రం ప్రకటించిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ (జుజూ+ూ) వల్ల ఎన్నో ఎంఎస్ఎంఈలు, వ్యాపార సంస్థలు గట్టెక్కాయని తెలిపాయి. కొవిడ్ -19 సంక్షోభం వల్ల పేరుకుపోయిన అప్పులను తీర్చుకొని, వ్యాపార నిర్వహణకు అవసరమైన నిధులను పొంది, వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ స్కీం దన్నుగా నిలిచిందని చెప్పాయి.అప్పట్లో అన్ని రంగాల వ్యాపార సంస్థలకు రుణాలను ఇచ్చిన ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు/ఆర్థిక సంస్థలకు ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ ద్వారా 100 శాతం పూచీకత్తు లభించిందని సంబంధిత అధికారులు చెప్పారు. ఇందులో భాగంగా వ్యాపార సంస్థలకు అప్పటికే ఉన్న రుణ బకాయిలపై బ్యాంకులు, ఆర్థిక సంస్థలన్నీ ప్రీ-అప్రూవ్డ్ రుణాలను మంజూరు చేశాయి. ఈక్రమంలో వ్యాపార స్థితిగతులపై వాటి నుంచి అదనపు సమాచారమేదీ స్వీకరించలేదు. ప్రాసెసింగ్ ఫీజులు, ప్రీ పేమెంట్ ఛార్జీలు, గ్యారంటీ ఫీజులు లేకుండానే క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ ద్వారా ప్రీ అప్రూవ్డ్ రుణాలను మంజూరు చేశారు. 2023 మార్చి 31 వరకు ఆ స్కీం అమలైంది.

**ఎన్నో రంగాలపై ఎఫెక్ట్**

ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం ఫిబ్రవరి 28 నుంచి జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ఈ యుద్ధం మొదలైంది. గత 38 రోజులుగా జరుగుతున్న ఈ యుద్ధం వల్ల ఇంధన సంక్షోభం ఏర్పడింది. దీని ప్రభావం భారత్‌లోని చాలా రంగాలపై స్పష్టంగా కనిపిస్తోంది. రవాణా రంగం, వాహనాల తయారీ రంగం, టైల్ ఫ్యాక్టరీలు, టెక్స్‌టైల్ పరిశ్రమ, హోటల్ - పర్యాటక రంగం, వ్యవసాయ రంగం, ఫార్మా రంగం, ఉత్పాదక రంగం బాగా ప్రభావితం అవుతున్నాయి. ఆయా రంగాల్లో ఎంతోమంది ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ఫలితంగా పరిశ్రమల్లో తయారీ, ఉత్పత్తి ప్రక్రియ తగ్గుముఖం పడుతున్నాయి. భారత్ వినియోగించే ఎరువులు, సహజ వాయువు(ఎల్ఎన్‌జీ), ఎల్‌పీజీలలోనూ సింహభాగం విదేశాల నుంచే వస్తుంటుంది. ఎరువుల కొరత ప్రభావం భారత రైతులపై కనిపిస్తోంది. సహజ వాయువు అందక ఎన్నో పరిశ్రమలు సగం కెపాసిటీతోనే పనిచేస్తున్నాయి. వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల కొరత దేశంలోని చిరువ్యాపారాలపై పెద్ద ప్రభావాన్ని చూపిస్తోంది.

**భారత సర్కారు ఉపశమన చర్యలు**

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. ఈనేపథ్యంలో దేశ ప్రజలకు ఉపశమనాన్ని కలిగించేందుకు పెట్రోలు, డీజిల్‌లపై ఎక్సైజ్ సుంకాన్ని భారత సర్కారు మార్చి 26న తగ్గించింది. ప్రస్తుతం ఎక్సైజ్ సుంకం 1 లీటరు పెట్రోలుపై రూ.3, 1 లీటరు డీజిల్‌పై 0గా ఉంది. దీనివల్ల పెట్రోలు, డీజిల్ ధరలను పెంచాల్సిన అవసరం లేకుండా పోయింది. ఇక ఎగుమతి సుంకాన్ని డీజిల్‌పై లీటరుకు రూ.21.50, విమాన ఇంధనంపై లీటరుకు రూ.29.50 చొప్పున పెంచింది. ఏప్రిల్ 2న కీలకమైన పెట్రో కెమికల్ ఉత్పత్తులు, ప్రత్యేక ఆర్థిక మండళ్ల (ూజుం)కు కస్టమ్స్ సుంకం నుంచి మినహాయింపులను కల్పించింది.

# ఎయిర్‌ఇండియా సీఈఓ రాజీనామా!

**ఎయిర్‌ఇండియా సీఈఓ క్యాంప్‌బెల్ తన పదవికి రాజీనామా**

**నూతన సీఈఓ ఎంపిక చేసే వరకు బాధ్యతల్లోనే కొనసాగున్న విల్సన్**



ఎయిర్‌ఇండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ తన పదవికి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి ఒక ఏడాది ముందే క్యాంప్‌బెల్ తప్పుకుంటున్నట్లు సమాచారం. కొత్త సీఈఓను ఎంపిక చేసే వరకు ఆయన తన బాధ్యతల్లోనే కొనసాగనున్నట్టు తెలుస్తోంది.క్యాంప్‌బెల్ విల్సన్ 2022 సెప్టెంబర్‌లో ఎయిర్‌ఇండియా సీఈఓ బాధ్యతలు చేపట్టారు. టాటా గ్రూప్ చేతికి ఎయిర్‌ఇండియా వెళ్లిన తర్వాత విస్తారా విలీనం వంటి కీలక ప్రక్రియలను ఆయన పర్యవేక్షించారు. గతేడాది అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం, పెరుగుతున్న నిర్వహణ ఖర్చులతో నాయకత్వ మార్పు అనివార్యమైందని తెలుస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.20వేల కోట్ల భారీ నష్టాలు వచ్చే అవకాశం ఉన్నట్టు అంచనా. ఈ క్రమంలోనే క్యాంప్‌బెల్ విల్సన్ తన పదవికి రాజీనామా చేసినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఐదేళ్ల ఒప్పందంతో నియమితులైన ఆయన పదవీకాలం 2027 జూలై వరకు కొనసాగాల్సి ఉంది.

**కొత్త సీఈఓ ఎంపిక ప్రక్రియ వేగవంతం**

గత వారం జరిగిన బోర్డు సమావేశంలో విల్సన్ రాజీనామాను ఆమోదించినట్లు తెలిసింది. కొత్త సీఈఓను ఎంపిక చేసే వరకు ఆయన తన బాధ్యతల్లోనే కొనసాగనున్నట్టుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అవసరమైతే సెప్టెంబర్ వరకు ఆయన కొనసాగవచ్చని తెలిపాయి. క్యాంప్‌బెల్ విల్సన్ 2022లో ఎయిర్ ఇండియా సీఈవో, ఎండీగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ముందుగానే తప్పుకోవాలన్న తన నిర్ణయాన్ని ఈ ఏడాది ప్రారంభంలోనే బోర్డుకు తెలియజేసినట్లు సమాచారం. అప్పటి నుంచే కొత్త సీఈవో కోసం అన్వేషణ ప్రారంభమైందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కొత్త అధికారి ఎంపిక కోసం సంస్థ ఇప్పటికే పలువురు అభ్యర్థులతో చర్చలు జరుపుతోంది. త్వరలో కీలక సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ఫుల్-సర్వీస్ ఎయిర్‌లైన్స్ అనుభవం ఉన్న అంతర్జాతీయ స్థాయి నాయకత్వాన్ని ఎంపిక చేయాలనే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి.

**విమానయాన రంగంలో విస్తృత అనుభవం**

30 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన విల్సన్, ఫుల్ సర్వీస్, లో-కాస్ట్ ఎయిర్‌లైన్స్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఎయిర్ ఇండియాకు ముందుగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ (ఎస్ఐఏ) అనుబంధ సంస్థ స్కూట్‌కు సీఈఓగా పనిచేశారు. తన కెరీర్‌ను సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లో మేనేజ్‌మెంట్ ట్రెయినీగా ప్రారంభించిన విల్సన్, కెనడా, హాంకాంగ్, జపాన్ వంటి దేశాల్లో పలు బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 2011లో స్కూట్ సంస్థ స్థాపక సీఈవోగా వ్యవహరించారు.

**మార్కెటింగ్, సేల్స్ విభాగాల్లో సేవలు**

సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సేల్స్ & మార్కెటింగ్)గా విల్సన్ పని చేశారు. ధరలు, డిస్ట్రిబ్యూషన్, ఈ-కామర్స్, బ్రాండ్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాలను పర్యవేక్షించారు. న్యూజిలాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ కాంటర్బరీ నుంచి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ (ఫస్ట్ క్లాస్ హానర్స్) పూర్తి చేశారు.

**సవాళ్ల మధ్య నాయకత్వ మార్పు**

ప్రస్తుతం ఎయిర్ ఇండియా పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఎయిర్‌స్పేస్ పరిమితులు, విమానాల సరఫరా లోపాలు, పెరుగుతున్న ఖర్చులు సంస్థపై భారంగా మారాయి. అంతర్జాతీయ రూట్లలో మార్గ మార్పులు చేయాల్సి రావడంతో ఇంధన వ్యయం గణనీయంగా పెరిగింది. ఇక 2025 జూన్ 12న జరిగిన అహ్మదాబాద్ ఘటనలో 241 మంది మృతి చెందడం సంస్థపై ప్రభావం చూపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.20,000 కోట్ల వరకు నష్టాలు సంభవించే అవకాశముందని అంచనా.

**నూతన సీఈఓపై భారీ బాధ్యతలు**

కొత్త సీఈఓకు సంస్థను పునరుద్ధరించడం, ఖర్చులను నియంత్రించడం, కార్యకలాపాలను స్థిరపరచడం వంటి కీలక బాధ్యతలు ఎదురవనున్నాయని . విమాన ప్రమాదంపై పూర్తి నివేదిక వెలువడిన తరువాతే కొత్త అధికారి బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి.

# ఎయిరిండియా ఇంధన సర్‌ఛార్జీ భారీగా పెంపు

**దూరం ఆధారంగా సర్‌ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటన**

**దేశీయంగా రూ.299 నుంచి రూ.899 వరకు సర్‌ఛార్జీ వసూలు**

**అంతర్జాతీయ సర్వీసులకు 24 నుంచి 280 డాలర్ల వరకు వసూలు**




ప్రపంచవ్యాప్తంగా జెట్ ఇంధన ధరలు పెరిగిన నేపథ్యంలో, దేశీయ-అంతర్జాతీయ మార్గాల్లో ఇంధన సర్‌ఛార్జీని సవరిస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. దేశీయ మార్గాలకు సంబంధించి, బుధవారం నుంచి ఫ్లాట్ సర్‌ఛార్జీ స్థానంలో దూరం ఆధారిత విధానానికి మారనున్నట్లు ఆ విమానయాన సంస్థ తెలిపింది.దేశీయంగా 500 కిలోమీటర్ల లోపు ప్రయాణాలకు రూ.299 నుంచి 2,000 కిలోమీటర్ల కంటే ఎక్కువ ప్రయాణాలకు రూ.899 సర్‌ఛార్జ్‌ను సవరిస్తున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ విమాన సర్వీసులకు 24 డాలర్ల నుంచి 280 డాలర్ల వరకు వసూలు చేయనున్నట్లు తెలిపింది. సవరించిన ఛార్జీలు డొమెస్టిక్ ప్రయాణాలకు ఏప్రిల్ 8వ తేదీ నుంచి, అంతర్జాతీయ ప్రయాణాలకు 10వ తేదీ నుంచి వసూలు చేస్తామని తెలిపింది.

దేశీయ ప్రయాణాలకు 0 నుంచి 500 కిలోమీటర్ల వరకు రూ.299,

501 నుంచి 1000 కిలోమీటర్ల వరకు రూ.399,

1001 నుంచి 1500 కిలోమీటర్ల వరకు రూ.549,

1500 నుంచి 2000 కిలోమీటర్ల వరకు రూ.749,

2000 నుంచి అంతకుమించి కిలోమీటర్లకు రూ.899 వసూలు చేస్తారు.

అంతర్జాతీయ ప్రయాణం విషయానికి వస్తే పశ్చిమాసియాకు 50 డాలర్లు, ఆగ్నేయాసియాకు 100 డాలర్లు, సింగపూర్‌కు 60 డాలర్లు, ఆఫ్రికాకు 130 డాలర్లు, యూకేకు 205 డాలర్లు, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకు 280 డాలర్ల చొప్పున ఫ్యూయల్ సర్‌ఛార్జిని వసూలు చేయనున్నట్లు ఎయిరిండియా గ్రూప్ తెలిపింది.




## గెటప్ రెడీ.. ఇక మిగిలింది యాక్షనే!

అగ్ర కథానాయకుడు చిరంజీవి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన హీరోగా కేఎస్ రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ ఓ చిత్రాన్ని నిర్మించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలోని చిరంజీవి పాత్రకు సంబంధించిన లుక్ టెస్ట్ విజయవంతంగా పూర్తయింది. ఇందులో మెగాస్టార్ పవర్‌ఫుల్, స్ట్రైకింగ్ లుక్‌లో కనిపిస్తారని లుక్ టెస్ట్‌ని బట్టి అర్థమవుతున్నది. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్‌కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి-బాబీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ రెండో చిత్రం మెగా అభిమానులకు విందు భోజనంలా ఉంటుందని సమాచారం. మాస్ ఎంటర్‌టైనర్స్ తీయడంలో సిద్ధహస్తుడైన బాబీ ఈసారి మెగాస్టార్ కోసం ఇంటెన్స్ క్యారెక్టర్‌ని డిజైన్ చేశారని, మెగాస్టార్ స్క్రీన్ ప్రెజెన్స్ మరింత ఎలివేట్ అయ్యేలా స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారని, పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ముహూర్తం, రెగ్యులర్ షూటింగ్ వివరాలను మేకర్స్ త్వరలో ప్రకటిస్తారు.



## అరుదైన గౌరవం



ప్రస్తుతం యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' షూటింగ్‌లో బిజీగా ఉంది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. కేరళలో జరుగుతున్న తాజా షెడ్యూల్‌లో పోరాట ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు. ఇదిలావుండగా త్వరలో రష్మిక మందన్న ఓ గ్లోబల్ ఈవెంట్‌లో సందడి చేయబోతున్నది. జపాన్‌లోని టోక్యోలో జరగనున్న గ్లోబల్ యానిమే అవార్డ్స్ వేడుకలో రష్మిక మందన్న ప్రజెంటర్‌గా వ్యవహరించనుంది. ప్రపంచవ్యాప్తంగా యానిమేషన్ రంగంలో అద్భుత ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన సాంకేతిక నిపుణులతో పాటు సినిమాలకు గత పదేళ్లుగా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. భారత్ నుంచి ఈ ఏడాది గ్లోబల్ యానిమే వేడుకలో పాల్గొంటున్న ఏకైక భారతీయ నటి రష్మిక మందన్న కావడం విశేషం. ఇదొక అరుదైన గౌరవమని అంటున్నారు. అయితే 2024లో జరిగిన గ్లోబల్ యానిమే ఈవెంట్‌లో కూడా రష్మిక మందన్న పాల్గొన్నది. ఈ వేడుకలో భాగమైన తొలి భారతీయురాలిగా ఆమె రికార్డు సృష్టించింది. మరోమారు రష్మిక మందన్న ఈ గ్లోబల్ ఈవెంట్‌లో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది.




## బాలీవుడ్‌లో మైథలాజికల్ జంగిల్ డ్రామా?

తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్ హీరోగా బాలీవుడ్‌లో ఓ మైథాలాజికల్ జంగిల్ డ్రామా తెరకెక్కనున్నది. కోలీవుడ్ ఫిల్మ్ మేకర్ పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రానికి బాలీవుడ్ అగ్ర దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ నిర్మాత. ఈ ప్రాజెక్ట్‌కు హీరోగా ముందు రామ్‌చరణ్‌ను అనుకున్నారట. కొన్ని కారణాల వల్ల చర్చలు కార్యరూపం దాల్చకపోవడంతో ఈ సినిమా ధనుష్ కాంపౌండ్‌కు చేరిందంటూ బాలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. ఓ పౌరాణిక గాథ ఆధారంగా అటవీ నేపథ్యంలో ఈ కథ సాగుతుందట. దర్శకుడు పీఎస్ మిత్రన్ తమిళంలో తెరకెక్కించిన ఇరుంబు తిరై, సర్దార్ చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. దీంతో పాటు భన్సాలీతో ఆయనకు ఉన్న అనుబంధం కారణంగా ఈ ప్రాజెక్ట్ మిత్రన్‌కి దక్కిందని ఇన్‌సైడ్ టాక్. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది.

## పుట్టినరోజు కానుకగా...

హీరో ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా తన అభిమానులకు ఓ కానుక ఇవ్వనున్నారు. మే 20న ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా ఆయన హీరోగా నటించిన 'ఊసరవెల్లి' సినిమా రీ రిలీజ్ కానుంది. ఎన్టీఆర్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించిన చిత్రం 'ఊసరవెల్లి'. తమన్నా హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో తనికెళ్ల భరణి, ప్రకాశ్‌రాజ్, విద్యుత్ జమాల్, సాయాజీ షిండే, మురళీ శర్మ తదితరులు ఇతరపాత్రలు పోషించారు. బి. బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా 2011 అక్టోబరు 6న రిలీజ్ అయింది. ఈ మూవీకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ప్లస్‌గా నిలిచింది. కాగా 'ఊసరవెల్లి' చిత్రం సుమారు పదిహేనేళ్ల తర్వాత మరోసారి ప్రేక్షకుల ముందుకొస్తోంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజుని పురస్కరించుకుని ఈ సినిమాని రీ రిలీజ్ చేస్తున్నారు. ఇక ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఎన్టీఆర్‌నీల్' (వర్కింగ్ టైటిల్). ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్‌పై కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ సినిమా 2027 జూన్ 11న రిలీజ్ కానుంది.



## కింగ్ 100.. 'శివ' లుక్‌తో నాగార్జున

టాలీవుడ్ కింగ్ నాగార్జున తన వందో సినిమాను ఎంతో ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. తమిళ దర్శకుడు కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం పేదరికం నుంచి సంపన్నుడిగా ఎదిగిన ఫార్ములా కథతో సాగనుందని తెలుస్తోంది. ఇందులో నాగ్ ఒక షేడ్‌లో 25 ఏళ్ల యువకుడిలా కనిపించనున్నారని సమాచారం. దాని కోసం చిరంజీవి ఆచార్యలో, రజనీకాంత్ కూలీలో వాడిన అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగిస్తున్నారట. అంటే దాదాపు శివ సినిమాలో నాగార్జున ఎలా కనిపించారో, అదే వింటేజ్ లుక్‌ను ఈ పాత్రలో మళ్లీ చూపించనున్నారు. ఆచార్య వచ్చిన సమయంలో ఈ టెక్నాలజీ ఖరీదైనది. కానీ ఇప్పుడు ఏఐ అందుబాటులోకి రావడంతో ఖర్చు తగ్గింది, దాంతో వాడకం చాలా సులభమైంది. ఇక దీంతో నాగార్జున వందో సినిమా మరింత ప్రత్యేకంగా మారే అవకాశం ఉంది. కాగా ఈ చిత్రంలో టబు ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. నాగార్జున-టబు జంట 28 ఏళ్ల తర్వాత మళ్లీ తెరపై కనిపించనుంది. గతంలో వీరిద్దరూ నటించిన నిన్నే పెళ్ళాడతా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. చివరిగా వీరు ఆవిడా మా ఆవిడే చిత్రంలో నటించారు. ప్రస్తుతం టబు షూటింగ్‌లో పాల్గొంటున్నారు. దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే 75 శాతం పూర్తయింది. దసరా తర్వాత విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. అయితే టైటిల్ నుంచి రిలీజ్ డేట్ వరకు ఏదీ ఇప్పట్లో ప్రకటించే ఉద్దేశం లేదు. సినిమా పూర్తయిన తర్వాతే ప్రచారం మొదలుపెట్టాలని నాగ్ నిర్ణయించారు. ఇలా నాగార్జున తన వందో చిత్రంపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టారు.



## 'ఖల్‌నాయక్ రిటర్న్స్'లో ఐటెం సాంగ్

సంజయ్‌దత్ నటించిన కల్ట్‌క్లాసిక్ 'ఖల్ నాయక్' చిత్రానికి ఇటీవలే సీక్వెల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఖల్ నాయక్ రిటర్న్స్' పేరుతో ఇది తెరకెక్కనుంది. 'ఖల్ నాయక్'లోని 'చోలీ కే పీచే క్యా హై' పాట అప్పట్లో అత్యంత ప్రజాదరణ పొందింది. మాధురీ దీక్షిత్ నృత్యాలు యువతరాన్ని ఆకట్టుకున్నాయి. అదే సమయంలో ద్వంద్వార్థాలతో కూడిన పాట ఇదనే విమర్శలు కూడా వచ్చాయి. ఇదిలావుండగా.. తాజా సీక్వెల్‌లో ఈ పాటను రీమిక్స్ చేయబోతున్నారట. ఇందులో తమన్నా నర్తించనుందని ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే తమన్నా పలు చిత్రాల్లో ఐటెంసాంగ్స్ చేసిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం 'స్త్రీ-2' చిత్రంలో తమన్నా చేసిన 'ఆజ్ కి రాత్' ప్రత్యేక గీతం విశేష ఆదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో 'ఖల్ నాయక్ రిటర్న్స్'లో ఆమె పేరునే పరిశీలిస్తున్నారని బాలీవుడ్ టాక్.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.